జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :338 పేజీలు 8 వెల : 5 మంగళవారం 26 ఆగష్టు 2025



జాతీయ దినపత్రిక

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.






# వైద్యారోగ్యంలో

## వినూత్న ఆవిష్కరణల వేదిక 'బ్రెయిన్'

### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో భాగంగా ఏర్పాటు

### అంతర్జాతీయ బయోడిజైన్ నిపుణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

అమరావతి: వైద్యారోగ్య రంగంలో వినూత్న ఆవిష్కరణల కోసం భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ (బ్రెయిన్) కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అమరావతిలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లో అంతర్భాగంగా బ్రెయిన్ కార్యకలాపాలుంటాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ, స్థానిక నైపుణ్యాలను సమన్వయం చేయడం ద్వారా ప్రజారోగ్య రంగంలో గణనీయమైన మార్పులు తెస్తుందని వెల్లడించారు. సచివాలయంలో సోమవారం ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్‌కు చెందిన వేర్వేరు దేశాల వైద్య నిపుణులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏఐ, మెడ్‌టెక్ అలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసియా- పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్, అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ సంయుక్త భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆరోగ్య రంగంలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా 'బ్రెయిన్' దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయడమే లక్ష్యంగా ఇది పనిచేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా మెడికల్ టెక్నాలజీ రంగంలో కొత్త స్టార్టప్‌లతో పాటు పరిశోధకులు, నిపుణులకు ప్రోత్సాహం లభిస్తుందని సీఎం తెలిపారు.

**స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాల్లో ఒప్పందాలు**

ఆస్ట్రేలియా, అమెరికా, ఇజ్రాయెల్, జపాన్, సింగపూర్, తైవాన్, ఐర్లాండ్ తదితర దేశాలకు చెందిన వైద్య నిపుణులు ఆయా దేశాల్లో బయోడిజైన్ కార్యకలాపాలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏఐ, మెడ్‌టెక్ అలయన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేశ్ కలపాలతో పాటు ప్రొఫెసర్ అనురాగ్ మైరల్ (స్టాన్‌ఫోర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్), డాక్టర్ యోనా వైస్‌బచ్ (ఆసియా పసిఫిక్), కెవిన్ ఫ్లైగర్ (ఆస్ట్రేలియా), యూరియోన్ కొబయాషి (జపాన్), జేమ్స్ చియెన్, హియాట్సెంగ్ (తైవాన్), మార్క్ చాంగ్ (సింగపూర్) తదితరులు తమ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలకు సాంకేతిక పరిష్కారాలపై చర్చించారు. వైద్యారోగ్య రంగంలో పరిశోధన, శిక్షణ, సాంకేతికత బదిలీ, స్టార్టప్, ఇంక్యుబేషన్‌తదితర విభాగాల్లో సహకారంపై ప్రపంచ నిపుణులు- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా, ఎయిమ్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం జరిగింది.



## ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు

# అవకాశాలు

### రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్

### పలు పరిశ్రమలకు ఈఈపీసీ అవార్డుల ప్రదానం

**విజయవాడ:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానం వల్ల మన ప్రాంతం నుంచి ఇంజినీరింగ్ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడ నోవోటెల్ హెూటల్‌లో సోమవారం కేంద్ర వాణిజ్య పరిశ్రమ మంత్రిత్వ శాఖ, ఇంజినీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఈఈపీసీ) ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి అత్యుత్తమ పనితీరు, ఎక్కువ ఎగుమతులు చేసిన ఇంజినీరింగ్ ఉత్పత్తుల పరిశ్రమలకు అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. మంత్రి మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డులు అందజేశారు. లార్జ్ ఎంటర్‌ప్రైజెస్ విభాగంలో హ్యుందాయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ (చెన్నై) 2021-22, 2022-23 సంవత్సరాలకుగాను గోల్డ్ ట్రోఫీ అందుకుంది. మీడియం ఎంటర్‌ప్రైజెస్ విభాగంలో థర్మోప్యాడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) 2021-22 సంవత్సరానికి, ఐజీపీ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చెన్నై) 2022-23 ఏడాది గాను గోల్డ్ ట్రోఫీ అవార్డులు అందుకున్నాయి. వాటితో పాటు 91 కంపెనీలకు వివిధ విభాగాల్లో అవార్డులు

ప్రదానం చేశారు. మంత్రి మాట్లాడుతూ... భారతదేశం నుంచి 2024-25 ఏడాదిలో జరిగిన మొత్తం ఎగుమతుల్లో 26 శాతం ఇంజినీరింగ్ ఉత్పత్తులే ఉన్నాయని, అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచే 32 శాతం ఉండడం అభినందనీయమని అన్నారు. ఏపీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అభిషిక్త్ కిషోర్, ఈఈపీసీ ఇండియా రీజనల్ ఛైర్మన్ రమణ్ రఘు, వైస్ ఛైర్మన్ ఆకాశ్‌షా, డిప్యూటీ రీజనల్ ఛైర్మన్ శశి లూయిస్, రీజనల్ డైరెక్టర్ రాజగోపాలరావు, సెక్రటరీ ఆదిప్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.





2వ పేజీ

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

### నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్

### సిఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు



2వ పేజీ

## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్

21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు.





2వ పేజీ

## కోదండరామ్‌పై మొసలి కన్నీరు

### దమ్ముంటే కోదండను సిఎంను చేయాలి

### ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

## తిరుపతిని మెగాసిటీగా మార్చే యత్నం

### మీడియా సమావేశంలో మంత్రి నారాయణ



తిరుపతి:తుడా టవర్స్‌ను జూన్ ఆఖరు నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎపి పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా మార్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నిర్మాణాల అనుమతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా టౌన్‌ఎ÷-లానింగ్ నిబంధనలను సరళతరం చేశాం. నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేసుకుంటే అందరికీ మంచిది.తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్రమపద్ధతి లేకుండా టౌన్ ప్లానింగ్ చేశారని విమర్శించారు. ఓ పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టగా.. లేఔట్స్, భవనాలు ఇష్టమొచ్చినట్లు నిర్మించినట్లు- అందులో తేలిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. టీ-డీఆర్ బాండ్లు రాష్ట్రంలో ప్రధాన సమస్య. తణుకులో రూ.50 కోట్ల విలువైన బాండ్లను రూ.750 కోట్లకే జారీ చేశారు.. తిరుపతిలో 1077 బాండ్లు వచ్చాయి. వీటిలో 709 మంజూరు చేశారు.. ఇంకా 368 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో న్యాయపరమైన సమస్యలతో 59 ఉన్నాయి. రాష్ట్రంలో విశాఖ, గుంటూరు, తిరుపతిలో ఎక్కువ టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని వీలైనంత తొందరగా క్లియర్ చేస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

## అనుమతి లేకపోతే కేబుల్ వైర్లు తొలగించొచ్చు



హైదరాబాద్: విద్యుత్ స్తంభాలపై ఇంటర్నెట్, కేబుల్ వైర్ల తొలగింపుపై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఇటీవల రామంతాపూర్ విద్యుత్ ప్రమాద ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో ఎయిర్‌టెల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

ఉదయం న్యూస్

# కోదండరామ్‌పై మొసలి కన్నీరు



హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాం పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి ఆహా నా పెళ్లంట సినిమా తీయాలని ఎద్దేవా చేశారు. ఓయూకు వెయ్యి కోట్లు- ఇవ్వాలన్నారు. కోదండరామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డి కంటే అర్హుడుఅన్నారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోయి కోదండరామ్ కు సీఎం పదవి అప్పగించాలని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకుల బిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే అడ్డుకున్నారని అన్నారు. మేము కోదండరామ్ ను అడ్డుకోలేదు. మా గొంతుకోయడం కోసం కోదండరామ్ ను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారన్నారు. కోదండరామ్ తో రేపు పొద్దున మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరామ్ ను నిలబెట్టాలని సవాల్ విసిరారు. కోదండరామ్ ను లిటిగేషన్ లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. సీఎం కుర్చీని గౌరవించాలని అంటున్న రేవంత్ రెడ్డి మంత్రి పదవిని, వైస్ ఛాన్సలర్ పదవిని ఎందుకు గౌరవించడం లేదన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు- అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు. పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానా లు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. కోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలను కాదు జింకలు, నెమళ్లను చంపారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. ఉస్మానియా భూములను బీఆర్ఎస్ ప్లాట్లు- చేసుకుని అమ్ముకుంటారని రేవంత్ రెడ్డి అంటున్నారు. గచ్చిబౌలి భూములను ప్లాట్లు- చేసి అమ్ముకున్నది ఎవరో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం



హైదరాబాద్: తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, భీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ- పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు.ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు-కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు- తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే



దిల్లీ: ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ 'ఏఎన్ఐ'కి అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా అంశం పైనా స్పందించారు.

"విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదు" అని అమిత్ షా అన్నారు.వాదోపవాదాల్లేకుంటే చట్టసభలు జీవంలేని రాతి భవనాలే

"ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళ్తే ఆయనైనా రాజీనామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా?" అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**నైతికత గురించి నాకు చెప్పొద్దు..**

130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. "రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుంది" అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు.ధన్‌ఖడ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు

ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. "ధన్‌ఖడ్‌జీ రాజ్యాంగ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలంలో ఎన్నో మంచి పనులు చేశారు. వ్యక్తిగత అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదు" అని అమిత్ షా స్పష్టం చేశారు.

త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక గురించి ప్రస్తావిస్తూ.. "రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఎన్నుకున్నాం. ఇప్పుడు ఉపరాష్ట్రపతి దక్షిణాది నుంచి ఉండాలని అనుకున్నాం. దీనికి, తమిళనాడు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు.

**రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన నాదెండ్ల**

చౌకబియ్యం దుర్వినయోగం అరికడతామన్న మంత్రి

విజయవాడ,ఆగస్ట్25(ఆర్ఎన్ఎ): ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి నాదెండంల మనోహర్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం అని అన్నారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం. భవిష్యత్తులో

రేషన్ దుకాణాల ద్వారా గోధుమలూ అందజేస్తాం. డీలర్ల వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునికీకరిస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 29,797 రేషన్ దుకాణాలు ఉన్నాయి.

ప్రజల అవసరాల దృష్ట్యా వీటి సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సబ్ డిపోల ఏర్పాటు-కు కార్యాచరణ తయారు చేస్తున్నాం అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# యూరియా కష్టాలు.. పంపిణీ కేంద్రాల వద్ద రైతుల బారులు కొనసాగుతున్న యూరియ పడిగాపులు



నల్గొండ: ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గత పక్షం రోజులుగా ఇదే పరిస్తితి ఉంది. దీంతో రైతులు మండిపడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందేలా చర్యలు చేపడుతున్నారు.

# దర్యాప్తునకు సహకరించండి

## ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి

న్యూఢిల్లీ: ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహారల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచు కుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చన్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు.

ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్ట్రాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది.

# పురోహితుడిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లు



హైదరాబాద్: సైబర్ నేరాలపై ఎంత అవగాహన కల్పిస్తున్న ఎవరో ఒకరు ఆ ఉచ్చులో చిక్కుకుంటూనే ఉన్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్‌కి సంబంధించిన వివరాలను వెల్లడించవద్దని పదే పదే చెబుతున్నా.. ఆ మాట పెడచెవిన పెట్టి సైబర్ నేరగాళ్ల కాటుకు బలి అవుతున్నారు. తాజాగా నగరానికి చెందిన ఓ పురోహితుడికి సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. పాతబస్తీ పురానాపూల్‌కి చెందిన పురోహితుడిని పూజ పేరుతో కేటుగాళ్లు రూ.6 లక్షలు కాజేశారు. సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి కాల్ చేస్తున్నామని.. కల్నల్ సర్ ఆరోగ్యం బాగోలేదని చెప్పారు. 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితులు కావాలని నమ్మబలికారు. అడ్వాన్స్ కింద మూడు లక్షలు చెల్లిస్తామని కూడా చెప్పారు. తొలుత రూ.10 పంపి.. ఆ తర్వాత వీడియో కాల్ చేసి మిగితా డబ్బు పంపిస్తామని కార్డు, పిన్ వివరాలు తెలుసుకున్నారు. దాంతో విడతల వారిగా రూ.5.99 లక్షలు నేరగాళ్లుకాజేశారు. మోసపోయినట్లు- గ్రహించిన బాధితుడు 1930కు కాల్ చేసి జరిగింది చెప్పాడు. దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నాలుగు రకాల కొత్త మందులను విడుదల చేసిన జే.యు అగ్రి సైన్స్ కంపెనీ

**కర్నూలు:ఉదయం న్యూస్:**



రైతులు సాగు చేసే పంటలలో పురుగు,దోమ మరియు తెగులు నివారణ కొరకు జే.యు అగ్రి సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు మార్కెట్ నందు నాలుగు రకాల కొత్త మందులను ఆదివారం రోజు విడుదల చేశారు.జిల్లా కేంద్రమైన కర్నూలులోని త్రిగుణ హొటల్ నందు ఆదివారం జరిగిన డీలర్స్ సమావేశం నందు జోనల్ హెడ్ మోహన్ రెడ్డి, ఏజీఎం రాజీవ్ నంది లు నాలుగు కొత్త రకాల మందులను మార్కెట్ లోకి విడుదల చేశారు.వీటిలో అయాక, నిజిస్టు అనే పురుగు మందులను,ట్రిస్టన్ అను దోమ ముందును,అజోలిన్ అనే తెగులు మందులను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పంట సాగులో పురుగు,దోమ మరియు తెగులు నివారణకు ఈ మందులు ప్రభావితం చేస్తాయని వారు తెలియజేసారు.నేటి నుండి ఈ మందులు మార్కెట్ లో అందుబాటులో ఉంటాయని వారు తెలియజేశారు.రైతులు ఎటువంటి సందేహాలు లేకుండా ఈ మందులను పంట పొలాలలో వినియోగించవచ్చని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్లు రమేష్,సుధాకర్, నాగేశ్వరయ్య,కర్నూలు రీజియన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ బీసీ కాదు ఆయన గెలుపుపై అనుమానాలు

**బీఆర్ఎస్ పనైపోయింది టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు!**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బీఆర్ఎస్ మూడు ముక్కలైందన్న ఆయన నాలుగో ముక్క కోసం ఇంకొకరు ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు.
కరీంనగర్ జిల్లాలో టీపీసీసీ జనహిత యాత్రలో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పై నిప్పులు చెరిగారు. దొంగ ఓట్లతోనే 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారన్న అనుమానం కలుగుతోందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ దొంగ ఓట్లతో ఎంపీగా గెలిచారనే అనుమానం ఆయన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టిన ఓటర్ లిస్ట్ చూస్తుంటే బీజేపీ నేతల గెలుపుపై అనుమానాలు కలుగుతున్నాయని మహేశ్ గౌడ్ చెప్పారు. బీసీల గురించి మాట్లాడకుండా బండి సంజయ్ ఢిల్లీలో దాక్కున్నారని ఆయన మండిపడ్డారు.
బండి సంజయ్ బీసీ కాదు, దేశ్ ముఖ్, ఒక దొర అని ఆయన ఆరోపించారు. కులం, మతం, దేవుడు పేరుతో ఓట్లు అడిగే బిచ్చగాళ్లు బీజేపీ నేతలు అని విమర్శించారు. ఎన్నికలప్పుడు మాత్రమే బీజేపీ నేతలకు దేవుడు గుర్తుకొస్తాడని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పైనా మహేశ్ గౌడ్ విరుచుకుపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోందని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలైందన్న ఆయన, నాలుగో ముక్క కోసం ఇంకొకరు ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ కు తప్ప వేరే పార్టీకి అవకాశమే లేదని స్పష్టం చేశారు. బీహార్ లో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే అని జోస్యం చెప్పారు మహేశ్ గౌడ్. బీసీ నాయకుడిని అని చెప్పుకునే బండి సంజయ్ ఏనాడైనా బీసీ నేతల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా ఢిల్లీలో దాక్కున్నారని బండి సంజయ్ పై విమర్శలు గుప్పించారు.ఓట్ల చోరీ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతివ్వాలని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కరీంనగర్ జిల్లాలో కొనసాగుతున్న టీపీసీసీ జనహిత పాదయాత్రలో ఆమె పాల్గొన్నారు. చొప్పదండి నియోజకవర్గం మల్యాల నుంచి యాత్ర ప్రారంభమైంది. తొలి రోజు మల్యాల నుంచి గంగాధర వరకు యాత్ర కొనసాగింది.

## భర్త భార్యను చంపాడు కానీ అతి కిరాతకంగా చంపాడు?



మల్కాజిగిరి డిసిపి పద్మజా రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

స్వాతి మహేంద్ రెడ్డి ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారుపెళ్లి అయిన తర్వాత ఇద్దరు మధ్య నాలుగు సార్లు గొడవలు జరిగాయి.ఒక సంవత్సరం క్రితం అమ్మాయి కి అబార్షన్ చేయించాడు,
మళ్ళీ గర్భవతి అయిందిమెడికల్ చెకప్ తర్వాత ఇంటకి వెళ్తా అనగానే గొడవ పెట్టీ ఆమెను కొట్టాడు.
బయటకు వెళ్లి ఇంటికి వచ్చాడు.ఆ తర్వాత ఆమెను కొట్టగా కళ్ళు తిరిగి కోమాలో పోయింది. ఆ తర్వాత గొంతు నులిమి చంపేశాడుబాడీ పార్ట్స్ అన్ని కోసేసి మూసి నదిలో పడేశాడు.మూడు సార్లు మూసి వద్దకు వెళ్లి శరీర భాగాలు పడేసాడు,ఆ తర్వాత తన భార్య కనబడటం లేదని మహేందర్ తన చెల్లికి ఇదే విషయాన్ని చెప్పాడు.మహేందర్ చెల్లి భర్త నరేందర్ రెడ్డి కి అనుమానం కలిగి మిస్సింగ్ కింద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.మహేందర్ బంధువు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ తో మహేందర్ రెడ్డి నీ అరెస్ట్ చేశాం.ఘటన జరిగిన స్థలంలో పలు ఆధారాలు సేకరించడ%శీ% జరిగింది.
స్వాతి బాడినా లేదా ఇతర మరో మహిళ అని నిర్ధారనికి డిఎన్ఎ టెస్ట్ నిర్వహిస్తాం. గతంలో గొడవలు విషయంలో వికారాబాద్ సొంత గ్రామంలో పోలీస్ కేసు నమోదు అయింది.
పెద్దల సమక్షంలో గొడవ రాజీ కుదిరింది, ఆపై హైదరాబాద్ కు వచ్చారు.మహేందర్ రెడ్డి రాపిడో డ్రైవర్ గా పని చేస్తున్నాడుగతంలో అమ్మాయి కాల్ సెంటర్లో పనిచేసేది తరచుగా ఫోన్ మాట్లాడుతుంటే అనుమానం వ్యక్తం చేశాడు.కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నాం.

# ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో

**జిల్లా కలెక్టర్ కే. హేమావతి వివిధ అంశాలపై సమీక్షించారు**

**సిద్ధిపేట ప్రతినిధి, ఉదయము న్యూస్**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల వారిగా ఇచ్చిన లక్ష్యం ప్రకారం ఈ నెల 30 వరకు వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి జియో ట్యాగింగ్ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమానికి సంబంధించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని త్వరగా పూర్తి చేయించాలని జిల్లా అటవీ శాఖ అధికారిని ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాల్లో పాల్గొని పల్లెలలో పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని, ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, అంగన్వాడీ తదితర అన్ని శాఖల సిబ్బంది తప్పకుండ డ్రైడే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. గ్రామైక సంఘాల సమావేశంలో పరిశుభ్రత పై చర్చించి డ్రై డే కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొనేలా చూడాలని, డయేరియా కేసులు మరియు డెంగ్యూ కేసులు నమోదైతే తెలియజేసి వెంటనే తగు వైద్యసేవలందించాలని, అవుసరమైతే ఫీవర్ సర్వే చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పించాలని ఇంద్ర పార్క్ వద్ద సత్యగ్రహ దీక్ష!



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద సత్యాగ్రహ దీక్షలో జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్. కృష్ణయ్య వివిధ పార్టీల నాయకులు ఎంపీ ఈటల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీసీ కమిషన్ చైర్మన్ మాజీ వాకులాభరణం కృష్ణమోహన్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ ఆర్ అరుణ్, నీలం వెంకటేష్, అంజి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, అన్ని పార్టీ నాయకులు అన్ని జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు మరియు కుల సంఘాల నాయకులు అందరూ పాల్గొని మద్దతు తెలియజేశారు రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదని అన్నారు ఈ కార్యక్రమం లో పిండిప్రోలు రామమూర్తి, అధ్యక్షుడు, ఖమ్మం ఉమ్మడి జిల్లా మాట్లాడుతూ. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని తప్పకుండా రిజర్వేషన్లు ఇచ్చినాకనే ఎన్నికలకు వెళ్లాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుంచి జిల్లా కార్యదర్శి మొరం పాపారావు తదితర నాయకులు పాల్గొన్నారు.



## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద పథకానికి విరాళం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళంగా రూ. 1,00,116 /-లను హెచ్. పద్మనాభయ్య, నంద్యాల వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాద్‌కు అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



## ప్రజావాణికి 328 దరఖాస్తులు:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 328 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఆన్లైన్లోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.జిల్లా అధికారులతో సమావేశం ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇస్తే స్వీకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇండ్లు మంజూరై నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేయని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన దరఖాస్తుదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సూచించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు.15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయంసహాయక సంఘాల్లో చేర్పించాలని డి ఆర్ డి ఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేర్పించాలని అన్నారు. గ్రూపులలో చేరడం ద్వారా విద్యార్థులకు సమావేశాలు, అకౌంట్స్, బిజినెస్ స్కిల్ వంటి వాటిల్లో అవగాహన వస్తుందని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండగల నేపథ్యంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రోడ్లపై, మురుగు కాలువల్లో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు రానున్న వారం రోజుల్లో అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డి ఆర్ వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## కొండెక్కిన వినాయక విగ్రహాల ధరలు

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 25**



ఈనెల 27న జరగనున్న వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఇప్పటికే వినాయక విగ్రహాల తయారీని ఆయా ప్రాంతాలలో విక్రయ దారులు పూర్తి చేసి ఉన్నారు. ఇదిలా ఉండగా విగ్రహాల ధరలు కొండెక్కి కూర్చున్నట్లు స్థానికులు వాపోతున్నారు. విగ్రహం సైజును బట్టి ఒక అడుగు సుమారు రూ 1500 ల చొప్పున విక్రయాలు చేస్తున్నారు. ఒకప్పుడు మట్టి బొమ్మలకు మంచి డిమాండ్ ఉండగా కాలక్రమేనా మట్టి బొమ్మల కొనుగోలు తగ్గి ప్లాస్టా ప్యారిస్ విగ్రహాలకు మంచి డిమాండ్ ఏర్పడింది.



## చవితి వేడుకలకు ముస్తాబవుతున్న మండపాలు

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 25**

వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గణనాధుడి విగ్రహాలను పోటాపోటీగా ఏర్పాటు చేసి ఈ ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. గణనాధులను ప్రతిష్టించే మండపాలతో పాటు వీధులను విద్యుత్ దీపాలంకరణలతో శోభయామానంగా తీర్చి దిద్దుతున్నారు. పట్టణంలోని పెళ్లి మండపం, భేరివారి మండపం సినిమా సెట్టింగ్ తరహాలో మండపాన్ని సిద్ధం చేస్తున్నారు.

## చవితి సంబరాలకు చురుగ్గా ఏర్పాట్లు

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 25**



ప్రముఖ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో వినాయక చవితి సంబరాలు ఘనంగా ముస్తాబ అవుతున్నాయి. ఈనెల 27 వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వినాయక మందిరాలను రంగులతో ముస్తాబు చేస్తున్నారు. పట్టణంలోని పెళ్లి మండపం, భేరి వారి మండపం, రాజగోపురం, సువర్ణముఖి నది కట్టపై అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో చదువు పందిళ్ల ఏర్పాట్లు విద్యుదీపాలంకరణ నిర్వాహకులు చేపడుతున్నారు.

# అధికారం కొంతమందికి నెత్తికెక్కింది ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలకే !

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేల వ్యవహారశైలి ఆ పార్టీ హైకమాండ్ కు చిక్కులు తెచ్చి పెడుతోంది. ఒకరి తర్వాత ఒకరు గీత దాటుతూనే ఉన్నారు. ఓ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలా వ్యవహరించాలన్నదానిపై వారు కనీస అవగాహన పెంచుకునే ప్రయత్నం చేయడం లేదు. అధికారం చేతికి వచ్చిందన్న అహంకారంతో పాటు నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు సైలెంటుగా ఉంటూండటంతో తమకు ఎదురు లేదని వారు రెచ్చిపోతున్నారు. దాదాపుగా పదిహేను మంది ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ప్రత్యేకంగా నివేదికలు తెప్పించుకున్నారు. వారందరికీ గట్టి వార్నింగులు ఇచ్చారు.

సీనియర్ ఎమ్మెల్యేలకు రాజకీయంపై కాస్త అవగాహన ఉంది. గెలవకముందు ఎలా ఉన్నా.. గెలిచిన తర్వాత మాత్రం ప్రజల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి క్లారిటీ ఉంది. అలాగే నియోజకవర్గానికి తానే రాజు అన్నట్లుగా వ్యవహరించకుండా.. ప్రజా జీవితాల్లో చొరబడకుండా%®%. ఎంత వరకు రాజకీయం చేయాలో అంత వరకే రాజకీయం చేస్తున్నారు. వారి విషయంలో అంతా స్మూత్ గా జరిగిపోతున్నా%®% వివిధ కారణాలతో మొదటి సారి అవకాశం దక్కించుకున్న వారు.. గాలిలో గెలిచేశారు. అలా గెలిచినవారికి అధికారం నెత్తికెక్కుతోంది.

**అధికారం కొత్త %-% జాగ్రత్తగా హ్యాండిల్ చేసుకోవాలి !**

ఫోన్లలో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం రాజకీయ నేతలకు చేటు చేస్తుంది. అనంతపురం ఎమ్మెల్యే మద్యం మత్తులో ఏదో వాగాడు. దాన్ని అవతల వాళ్లు వ్యూహాత్మకంగా రికార్డు చేశారు. ఆ ఎమ్మెల్యే మద్యం మత్తులో ఉన్నప్పుడు ఏం మాట్లాడతాడో ఆయనకే తెలియదని సొంత పార్టీ నేతలు అంటూంటారు. ఆయన తరహాలోనే పలువురు ఎమ్మెల్యేలు తాము చేస్తున్న పనులపై నియంత్రణ కోల్పోతున్నారు. పార్టీకి చెడ్డపేరు తీసుకువస్తున్నారు. వీరిలో కొంత మంది అవినీతికి పాల్పడుతూంటే.. మరికొంత మంది వ్యక్తిగత వ్యవహారాలతో చెడ్డపేరు తెచ్చుకుంటున్నారు.

**మారకపోతే ఫస్ట్ టైమే .. లాస్ట్ టైమ్ !**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరికి ఒకటి, రెండు అవకాశాలు ఇస్తారు. దిద్దుకోగలిగిన తప్పులు చేసినప్పుడు దిద్దుకునే అవకాశం ఇస్తారు, హెచ్చరికలు చేసినంత కాలం చేస్తారు. మార్పు లేదంటే ఆయన వదిలేస్తారు. ఇక పట్టించుకోరు. తర్వాత ఎంత ఒత్తిడి చేసినా.. వారికి మరో అవకాశం ఇచ్చేందుకు చంద్రబాబు ఏ మాత్రం ఆసక్తి చూపించరు. అప్పటికీ కాని అలాంటి వారికి ఏం జరిగిందో అర్థం కాదు. తొలి సారితోనే రాజకీయ భవిష్యత్ అంతమైపోతుంది.

# 29న కారంపూడి లో భారీ బహిరంగ సభ

**భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి పిలుపు**

**కారంపూడి, ఉదయం న్యూస్, ఆగస్టు 25 :**



ఈ నెల 29న కారంపూడి పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా ఎదురు సూపర్ సిక్స్ హామీలో కీలకమైన స్త్రీ శక్తి ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని అమలు చేసిన సందర్భంగా మహిళాచే భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటన లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సూపర్ సిక్స్ హామీల భాగంగా ఎన్టీఆర్ పింఛన్ భరోసా, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కారంపూడిలో 6000 వేల మహిళాతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొననున్నారని తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలోని తెలుగు వీర మహిళలందరూ కార్యక్రమంలో పాల్గొని.. భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీశైల దేవస్థానానికి బంగారు హారాలు సమర్పణ

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



సోమవారం రోజు న అచ్యుత వేంకట సాయి మాధవ శశాంక్, నెల్లూరు వారు కుటుంబ సభ్యులతో కలిసి మొత్తం 3 హారాలను దేవస్థానమునకు సమర్పించారు. పగడాలు, ముత్యాలు, కెంపులు, పచ్చలు కూడిన ఈ మూడు బంగారు హారాల మొత్తం బరువు 232 . వీటిలో 4 బంగారు గుండ్లు, ముత్యాలు, కెంపులు, పచ్చలు కలిగిన ఆకుపచ్చ రాయితో బంగారు డాలరును కలిగిన ఒక హారం బరువు 78 గ్రాములు. కాగా 4 బంగారు గుండ్లు, ముత్యాలు, కెంపులు, పచ్చలు ఆకుపచ్చ రాయి బంగారు డాలరుతో కూడిన మరోహారం బరువు 79 గ్రాములు. అదేవిధంగా పగడాలు డాలరుతో కూడిన మరో బంగారు హారం బరువు 75 గ్రాములు. అమ్మవారి ఆ ల య ప్రా ం గ ణ ం లో ని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు హారాలను కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావుకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి తెర్నేకల్ విద్యార్థులు స్ఫూర్తిదాయకం

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డితెర్నేకల్ విద్యార్థులు ఏకంగా 21 పైనే డీఎస్సీ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవిద్యార్థులను అభినందించిన తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**ఉదయం న్యూస్: దేవనకొండ ఆగస్టు 25**




మండలంలోని తెర్నేకల్ గ్రామంలో డీఎస్సీ 2025 ఉపాధ్యాయ పోస్టులకు 21 మంది విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకపోవడంతో నిరుత్సాహంలో ఉన్న నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా ప్రవేశ పరీక్షలు నిర్వహించారని, ఈ ఫలితాల్లో సత్తా చాటి మా సొంత గ్రామమైన తెర్నేకల్ విద్యార్థులు ఏకంగా 21 మంది ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని అలాగే జిల్లా వ్యాప్తంగా డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన ప్రతి ఒక్కరికి అభినందిస్తూ, విద్య ఒక్కటే మన జీవితాన్ని వెలుగులోకి తెచ్చే దీపమని ప్రతి విద్యార్థి విజయం సాధించాలంటే పరిజ్ఞానం కావాలని చదివే లక్ష్యంగా భవిష్యత్తుకు సిద్ధం కావాలని, ప్రతి విద్యార్థికి పిలుపునిచ్చారు, ప్రతి విద్యార్థి కూడా నైపుణ్యంలో ప్రావీణ్యం లో ముందుకెళ్లి కన్న తల్లిదండ్రులకు జన్మించిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెర్నేకల్ విద్యార్థులు మొన్న కానిస్టేబుల్ ఫలితాల్లో 6 మంది విద్యార్థులు ఎంపిక కావడం అదేవిధంగా నేడు డీఎస్సీ ఉపాధ్యాయ ఫలితాలలో 21 మంది ఎంపిక కోవడం తెర్నేకల్ గ్రామానికి ఇంతటి ఘనతను పేరు ప్రఖ్యాతిని తెచ్చిన అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజల నుండి డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.
పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ. బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ వారి వారి పరిధిలోని పాయింట్ బుక్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల మరియు సంఘవిద్రోహవ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు.
రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల, సందర్భంగా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌కు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని తెలియజేయాలన్నారు. ప్రతి మండపంలో కనీసం ఒక్క కెమెరా, తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేలా చూడాలని సూచించారు.
ఈ సందర్భంగా పోలీస్ కమీషనరేట్ తరపున 50 సీసీ కెమెరాలను కొనుగోలు చేశామని, మరో 50 కెమెరాలను కొనుగోలు చేయనున్నామని, వాటిని ముఖ్య కూడళ్లు, సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కెమెరాలను అమర్చడం, జియో టాగింగ్ చేయడం, అవసరమైనప్పుడు ఫుటేజ్ సేకరించడం వంటి విషయాలపై బ్లూ కోల్ట్స్ అధికారులకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు.
ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ సీసీఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, వెంకటేష్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరికొత్త ఆలోచనలతో విస్తృతంగా ఉపాధి అవకాశాలు

**రాయచోటి, ఆగస్టు 25: (ఉదయ ప్రతినిధి)**




సరికొత్త ఆలోచనలతో సమాజంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని అందుకు వ్యాపారులు కూడా సహకరిస్తున్నారని ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఈడీసీ విభాగపు ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవంను పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యాపారవేత్తల పాత్ర దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకమని, వారు కేవలం వ్యాపారాన్ని ముందుకు నడపడం మాత్రమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టించి సమాజానికి ఉపాధి కల్పించే శక్తిగా నిలుస్తారని తెలిపారు. ఆధునిక యుగంలో స్టార్టప్‌లు, డిజిటల్ టెక్నాలజీలు, ఇన్నోవేషన్ ఆధారిత వ్యాపారాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థలో విస్తృత స్థాయిలో మార్పులు తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం" ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందని, యువతలో ప్రతిఒక్కరూ వ్యాపార ఆలోచనతో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.
ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలు కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక వ్యాపారవేత్తల రూపంలో గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ వంటి రంగాల్లోనూ విశేష సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విజయవంతమైన వ్యాపారవేత్తల అనుభవాలు విన్న విద్యార్థులు భవిష్యత్తులో తమ స్వంత స్టార్టప్‌లు ప్రారంభించాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి

# మట్టి విగ్రహాలను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

**పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పిలుపు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 25 :**




వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం జరిగింది. ఈనెల 27వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా నిర్వహించిన జిల్లా పర్యావరణ అనుకూల, వినాయక చవితి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సహజ రంగులతో చేసిన మట్టి వినాయక ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం అనే కరపత్రాలను జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆవిష్కరించారు.

# కేసీఆర్ అరెస్టుపై రేవంత్ మాటలను నమ్మని బీఆర్ఎస్!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వ్యక్తిగత కక్షల్ని తీర్చుకోవడానికి ప్రజలు తనకు అధికారం ఇవ్వలేదని అలాంటి వాటికి తాను దూరమని సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్‌లలో చెబుతున్నారు. ఓడించడమే ఆయనపై తీర్చుకున్న రివెంజ్ అని చెబుతున్నారు. అంటే కేసీఆర్ ను అరెస్టు చేసే అవకాశాలు లేవని రేవంత్ చెప్పినట్లయింది. కానీ ఆయన మాటల ను బీఆర్ఎస్ పెద్దలు అసలు విశ్వసించడం లేదు. రేవంత్ రెడ్డి రాజకీయాన్ని అర్థం చేసుకున్న కొంత మంది.. ఆయన మాస్టర్ ప్లాన్ వేస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే కాళేశ్వరం రిపోర్టుపై స్టే కోరుతూ కోర్టుకెళ్లారు.
రేవంత్ రెడ్డి అధికారాన్ని దుర్వినియోగం చేయడం లేదని, చెప్పాలనుకుంటున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవడం లేదని అంటున్నారు. కానీ కేసీఆర్ ను అరెస్టు చేస్తే, తన ప్రమేయం లేదని చెప్పడానికే ఆయన ఇలాంటి స్టేట్ మెంట్లు ఇస్తున్నారని బీఆర్ఎస్ పెద్దలు అనుమానిస్తున్నారు. ఆయన చేసిన తప్పులు అలాంటివని.. చట్టపరంగా అరెస్టు చేస్తే తాను ఎలా ఆపగలనని..అంత చాన్స్ ఉంటే ఆపేవాడిని ఆయన చెప్పుకోవాలను కుంటున్నారని భావిస్తున్నారు. అందుకే రేవంత్ కేసీఆర్ అరెస్టుపై వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారని అనుమానిస్తున్నారు. కేసీఆర్ ను అరెస్టు చేసి జైలుకు పంపడం అనేది రేవంత్ రెడ్డి టార్గెట్ అని బీఆర్ఎస్ వర్గాలు ఇప్పటికీ గట్టి నమ్మకంతో ఉన్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు..రేవంత్ రెడ్డిని ఎన్నో సార్లు అరెస్టు చేశారు.
ఆ పరిస్థితుల్ని అంత తేలికగా రేవంత్ మర్చిపోరని, అదే సమయంలో ఆయన పొలిటికల్ గా కూడా ఎంతో తెలివిగా వ్యవహరిస్తారు కాబట్టి, రివర్స్ కామెంట్లు చేస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే కాళేశ్వరం రిపోర్టు విషయంలో న్యాయపోరాటం కొనసాగించాలని అనుకుంటున్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై కేసీఆర్ న్యాయనిపుణులతో సంప్రదింపులు జరుగుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

# నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం**



నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. కమిషనర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందించారు. సిహెచ్. కుశల్కర్, 1995 ఎస్ఐగా పోలీస్ డిపార్ట్మెంట్లో అరంగేట్రం చేసినారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో పనిచేశారు, 2008 సంవత్సరంలో సీఐగా ప్రమోషన్ పొంది ఉమ్మడి నిజాంబాద్, మరియు హైదరాబాద్ సిటీలో పనిచేశారు. 2018 సంవత్సరంలో ఎసిపి గా ప్రమోషన్ పొంది సిసిఎస్ హైదరాబాద్ సిటీ, షాద్ నగర్, మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి గా పనిచేస్తూ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందారు. సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఓ యాదమ్మ, గజ్వేల్ ఏసిపి నరసింహులు, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, మొగిలి, శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు మరియు పోలీస్ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# భాష్యం స్కూల్ బస్సులను సీజ్ చేయాలి...

**లైసెన్సు లేని డ్రైవర్లతో విద్యార్థుల రవాణా..**

**సరైన ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతున్న యాజమాన్యం...**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...**

స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రాంతీయ రవాణా కార్యాలయంలో నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నారాయణ స్వామి గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని భాష్యం స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సరైన ఫిట్నెస్ లేకుండా ఎటువంటి డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని పెట్టుకుని విద్యార్థులను రవాణా చేస్తున్నారని ఈ విధంగా చేయడం వల్ల డ్రైవర్ సక్రమంగా డ్రైవింగ్ చేయకుంటే జరగరాని సంఘటనలు జరగవచ్చని వారు ఆవేదన వ్యక్తం చేశారు, జీతాలకు కక్కుర్తి పడి లైసెన్సు ఉన్న డ్రైవర్లను పెట్టుకుంటే వారికి ఎక్కువ జీతాలు ఇవ్వవలసి వస్తుందని లైసెన్సు లేని డ్రైవర్లను పెట్టుకుని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని వారు విమర్శించారు, సీట్లకు సరిపడు విద్యార్థులను ఎక్కించుకొని రవాణా చేయకుండా ఓవర్ లోడ్ ఎక్కించుకొని రవాణా చేస్తున్నారని విద్యార్థులను నిల్చోబెట్టి రవాణా చేయడం వల్ల ప్రమాదాలు జరగవచ్చని వారన్నారు, మరి కొన్ని బస్సులకు క్లీనర్లు లేకుండా నడుపుతున్నారని ఈ విధంగా చేయడం వల్ల విద్యార్థులు కిందకు దిగి వెళ్లే టైంలో ఏదైనా ప్రమాదాలు జరగవచ్చని వారు విమర్శించారు, తక్షణమే వీటన్నిటి పైన చర్యలు తీసుకొని నిబంధనలకు వ్యతిరేకంగా బస్సులను నడుపుతున్న భాష్యం స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని బస్సులను సీజ్ చేయాలని లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

# మైదుకూరులో కుక్కలు బెడద నిర్మూలన చర్యలు చేపట్టిన మున్సిపాలిటీ

**కుక్కలు పందుల నివారణకై మున్సిపాలిటీ అధికారులు చర్యలు చేపట్టాలి**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు పట్టణంలో వీధి వీధిలో కుక్కల బెడద ఎక్కువచికెన్, మటన్ అంగడి దగ్గర వీధుల్లో ఉన్న కుక్కలు వల్లప్రయాణికులకు అటు వీధుల్లో నివాసం ఉంటున్న వ్యక్తులకు ఇబ్బందికరంగా మారడంరాత్రివేళ వాహనాలను వెంటపడుతూ ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడం వీటిపై స్పందించిన మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి వీధి కుక్కల నిర్మూలనకై మైదుకూరు పలు ప్రాంతాలలో కుక్కలను పట్టి ఆటో బోన్ లో బంధించడం జరిగింది. కుక్కల నిర్మాణపై స్పందించిన ప్రయాణికులు కుక్కలు పందుల బెడద మైదుకూరు ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయని గతంలో చిన్నపిల్లలను సహితం కుక్కలు పందులు కరవడం వల్ల చాలామంది హాస్పిటల్లో పాలు కావడం జరిగిందని వాటి నిర్మూలనకై ఇంకా మున్సిపాలిటీ అధికారులు తగు చర్యలు చేపట్టవలసిందిగా తెలపడం జరిగింది.

# "స్త్రీ శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**/అరకులోయ ఉదయం న్యూస్/**



అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ . సివేరి. దొన్నుదొర ఆదేశాలమేరకు మంగళవారం నేడు అరకులోయ మండలలో స్రీశక్తి మహిళా కార్యక్రమంలో అరకులోయ మ్యూజియం ఎదురుగా ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతున్నందున అరకులోయ మండల టిడిపి నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు మండల నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు క్లస్టర్ ఇన్చార్జులు బూత్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు

మహిళా తెలుగుదేశం పార్టీ నాయకురాలు తెలుగుదేశం పార్టీ మహిళా కార్య కర్తలు ఈ స్రీ శక్తి కార్యక్రమం లో అరకు లోయ మ్యూజియం ఎదురుగా నేడు ఉదయం 10 అధ్యక్షన ప్రారంభమై పద్మాపురం పంచాయితి వి.రిసార్ట్ లో మీటింగ్ కార్యక్రమం జరుగు తున్నందున స్రీ శక్తి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కూటమి ప్రభుత్వ నాయకులకు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ల నాయకులు విధిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు లోక్కోయి మహదేవ్ కోరారు

# నారాయణ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటు తో ఎంబిబిఎస్ లో అడుగుపెట్టిన బద్దెల హన్సి రెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలం లోని వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ బద్దెల శ్యాంసుందర్ రెడ్డి రెండవ కుమార్తె హన్సి రెడ్డి ఆదివారం రోజు 2025 సంవత్సరం నీట్ పరీక్ష ఫలితాలలో మండలంలోని ఈ సంవత్సరం నారాయణ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటుతో ఎంబిబిఎస్ చదివెందుకు మొదటి అడుగు వేశారు. ఫ్రీ సీట్ రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి పదోన్నతులు పొంది,ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

# నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పుట్టా...

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



భారతీయ సినీ చరిత్రలో 50 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం, 15 ఏళ్లుగా బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా సామాజిక సేవకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరం అని పుష్పగుచ్చం అందజేసే దుష్యాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్. సోమవారం ఆయన మాట్లాడుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే గోల్డ్ ఎడిషన్ లో మన బాలకృష్ణ గారి పేరు లిఖించడం ఆంధ్రప్రదేశ్ కే కాదు భారతదేశానికే గర్వకారణం అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ గారి నటవారసత్వాన్ని కొనసాగిస్తూ కథానాయకుడిగా, హిందూపురం శాసనసభ్యునిగా ప్రజా నాయకుడిగా బాలకృష్ణ గారి ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తి దాయకం. ఇండియన్ సినిమాకు బాలకృష్ణ గారు చేసిన సేవలు అనన్య సామాన్యం అన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా ఎంతోమందికి జీవనదానం చేసిన బాలకృష్ణ గారు దేశ సినీ చరిత్రలోనే వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డెన్ ఎడిషన్ లో పేరు దక్కించుకున్న ఏకైక తెలుగు వ్యక్తి కావడం తెలుగువారందరికీ గర్వకారణం అన్నారు. ఈ శుభ సందర్భంగా పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి నా అభినందనలు తెలియజేస్తున్నానని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించలేని విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి:

**ఎస్ఎఫ్ఐపెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా :**

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సోమవారం ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎద్దు రాహుల్ వీరపోగు రవి.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....**

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈరోజు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం గా జరిగింది.

ప్రధానంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐగా కడప జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోహన్, జెర్మియా, చారి,నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అఖిలేష్, మండలనాయకులు రోహిత్,హర్ష, గిరి,సాగర్, లోకేష్, యశ్వంత్, డిగ్రీ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విశ్వబ్రాహ్మణ కులానికి క్షమాపణ చెప్పాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



నేషనలిస్ట్ జనశక్తి పార్టీ %చీజీూ% ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కడియం సూరిబాబు డిమాండ్ విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ స్వర్ణకార వృత్తి పట్ల చేసిన ప్రకటనపై ఖండన మరియు నిరసన.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నమస్కారములు. మీకు నేషనలిస్ట్ జనశక్తి పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కడియం సూరిబాబు తెలియచేస్తున్నది ఏమనగా, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఈ నెల మొదటి వారంలో మంగళగిరిలో జరిగిన చేనేత కార్మికుల సభలో పద్మశాలి సోదరులకు రెండు కుల వృత్తులు ఉన్నాయని, ఒకటి చేనేత, రెండు స్వర్ణకార వృత్తి అని ప్రకటించారు. ఇది తీవ్ర అభ్యంతరకరం. ఇది విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులస్థుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్నది. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. బాధ్యతాయుత స్థానంలో ఉన్న మంత్రివర్యులు మన భారతీయ వృత్తి కళలు, ప్రత్యేకించి మన తెలుగు రాష్ట్రాల ప్రజల చారిత్రక, సంస్కృతిక, వృత్తిపరమైన విషయాలపట్ల అవగాహన లేకపోవడం వల్ల అలా ప్రకటించారని భావిస్తూ, ఇక్కడ మీ దృష్టికి ఒక ముఖ్య విషయాన్ని తీసుకువస్తున్నాము. వర్ణ వ్యవస్థ ఆధారిత మన భారతీయ సమాజంలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ వర్గీయుల పాత్ర చాలా కీలకమైనది. సమాజ నిర్మాణంలో, నాగరికతలో, సంస్కృతి, సాంప్రదాయాలలో, అభివృద్ధి, వికాసం, సంపద సృష్టి తదితర అంశాల్లో వారు పోషించిన, పోషిస్తున్న భూమిక ఇతరులకు సాధ్యం కానిది. మన సమాజంలో ప్రతీ కులం వారికీ ఒక కుల వృత్తి ఉండడం సర్వ సాధారణ విషయం. అలాగే ఆ వృత్తి ఆధారితంగా వారు జీవిస్తారు. సమాజంలో ఆ వృత్తిపరంగా వారి ఉనికి చాటుకుంటూ, గుర్తింపబడతారు. కానీ, యావత్ అఖిల భారత స్థాయిలో దాదాపు పది కోట్ల మంది విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు ప్రాథమికంగా అయిదు వృత్తుల ద్వారా సమాజానికి సేవలు అందిస్తున్నారు. అంటే ఐదు రెట్లు అధికంగా అందరి కన్నా ఎక్కువ సమాజానికి సేవలు అందిస్తున్నారు. సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కానీ, దురదృష్టం ఏమిటంటే ఐదు రెట్లు వెనక్కి నెట్టివేయబడ్డారు అన్ని రకాలుగా.....ఇది వారి సామజిక వర్గానికి జరిగిన మరియు జరుగుతున్న తీవ్ర అన్యాయం. చాలా అనాదిగా. విశిష్ట సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం ఉన్న విశ్వభాహ్మణులు మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ అంటే....., కమ్మరం, వడ్రంగం, కంచరం, శిల్పం, స్వర్ణకార అనే ఐదు వృత్తులలోనే కాకుండా పౌరోహిత్యం, వాస్తు తదితర వైదిక వృత్తులలో వారి పాత్ర పోషిస్తున్నారు. వారిది వేల సంవత్సరాల సాంస్కృతిక నేపథ్యం. నిన్న మొన్నటిది కాదు. ఈ దేశంలో ఉన్న శిల్ప సంపద సృష్టికర్తలు వీరే. ఎందరో మహానుభావులు ఈ సామజిక వర్గంలో పుట్టి సంఘాన్ని ఉద్ధరించి చిరస్మరణీయంగా నిలిచారు. తెలుగు నేలపై భవిష్య కాలజ్ఞానం రచించిన శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామివారి జీవిత చరిత్రను చలనచిత్రంగా తీసి స్వయంగా వారే ఆ పాత్రలో నటించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారికి విశ్వబ్రాహ్మణ కులస్తులపట్ల అపారమైన అభిమానం. అందుకే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులస్థులు అధిక శాతం తెలుగుదేశం పార్టీ నాయకులుగా, కార్యకర్తలుగా, అభిమానులుగా నేటికీ కొన సాగుతున్నారు. కానీ, దురదృష్టం. వారికి, వారి సామాజిక వర్గానికీ ప్రస్తుతం అదే పార్టీ ప్రభుత్వంలో ఏమాత్రం గుర్తింపు, విలువ లేదు. ఇది చాలా శోచనీయం.

విశ్వబ్రాహ్మణ వర్గానికి ప్రభుత్వం నుండి సరైన గుర్తింపు లేదు. రాజకీయంగా వారు సంఘటితం కాలేక పోవడమే దానికి కారణం. ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ పని చేసుకొని అయినా జీవనం కొనసాగించవచ్చు. పద్మశాలి సోదరులు స్వర్ణ వృత్తి చేసుకోవడం విశ్వబ్రాహ్మణులు స్వాగతిస్తున్నారు. కానీ, కులపరంగా వారికి సంక్రమించిన జన్మ హక్కు స్వర్ణకార వృత్తిని వేరెవరో కులానికి ఆపాదించడంపట్ల వారు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారు. అయినా కూడా స్వాభావికంగా మూగ, సాధు జీవులు వంటి విశ్వబ్రాహ్మణ కులస్థులు వారి దెబ్బతిన్న వారి మనోభావాలను బహిర్గతం చెయ్యలేకపోవుచున్నారు. ఈ నేపథ్యంలో సాంప్రదాయ చేతివృత్తుల సమస్యలు, మనుగడ, అభివృద్ధి, ప్రధాన ఎజెండాగా ఉన్న నేషనలిస్ట్ జనశక్తి పార్టీ %చీజీూ% ఆంధ్ర ప్రదేశ్ వారికి అండగా నిలుస్తుంది. వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తుంది. ఎంతో అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపిస్తున్న మీరు మీ పార్టీని, ప్రభుత్వాన్ని అంటిపెట్టుకొని ఉన్న విశ్వభాహ్మణ విశ్వకర్మ కులస్థులకు న్యాయం జరిగేలా చూడాలని, మంత్రి నారా లోకేష్ వారు మాట్లాడిన విషయంపై తగిన వివరణ ఇవ్వాలని, రాష్ట్రంలోని లక్షలాది మంది విశ్వబ్రాహ్మణ కులస్తులకు బహిరంగంగా, మీడియా పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారు ఇలాంటి అవగాహనా రాహిత్య ప్రకటనలు మరలా చెయ్యకుండా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. ఆర్థిక, సామజిక, రాజకీయ రంగాలలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సమాజానికి సహాయ సహకారాలు అందించి, గుర్తింపు ఇవ్వాలని మేము మా పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాము..

# స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

అన్ని జిల్లాల్లో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీకి తేదీలను ఖరారు చేశారు. ఈ స్మార్ట్ రైస్ కార్డులను క్యూఆర్ కోడ్ ఆధారంగా తయారు చేశారు.

రాష్ట్రంలోని మొత్తం 1.45 కోట్ల రైస్ కార్డులను ఈ కొత్త కార్డులతో భర్తీ చేస్తున్నారు. కొత్త కార్డులపై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే, కార్డుదారుని గురించిన సమాచారం లభిస్తుంది.



Rollout Schedule

| Sl.No. | District Name | District Cards Count | Tentative date for Commencing Card distribution |
|---|---|---|---|
| 1 | Vizianagaram | 5,68,277 | 25-08-2025 (onwards) |
| 2 | NTR | 5,87,030 | |
| 3 | Tirupati | 5,80,120 | |
| 4 | Visakhapatnam | 5,17,149 | |
| 5 | Nellore | 7,10,990 | |
| 6 | Srikakulam | 6,51,645 | |
| 7 | East Godavari | 5,59,302 | |
| 8 | West Godavari | 5,51,276 | |
| 9 | Krishna | 5,17,825 | |
| 10 | Chittoor | 5,27,680 | 30-08-2025 (onwards) |
| 11 | Kakinada | 6,36,238 | |
| 12 | Guntur | 5,85,615 | |
| 13 | Eluru | 6,14,836 | |
| 14 | Ananthapuramu | 6,57,828 | 06-09-2025 (onwards) |
| 15 | Alluri Sitharama Raju | 2,83,907 | |
| 16 | Parvathipuram Manyam | 2,73,069 | |
| 17 | Dr. B.R. Ambedkar Konaseema | 5,31,926 | |
| 18 | Anakapalli | 5,32,346 | |
| 19 | Bapatla | 4,71,382 | 15-09-2025 (onwards) |
| 20 | Palnadu | 6,30,343 | |
| 21 | Y.S.R. Kadapa | 5,73,675 | |
| 22 | Annamayya | 4,87,246 | |
| 23 | Sri Sathya Sai | 5,63,028 | |
| 24 | Kurnool | 6,68,944 | |
| 25 | Nandyal | 5,32,570 | |
| 26 | Prakasam | 6,51,820 | |

ఎఫ్ పి ఎస్ డీలర్లు లబ్ధిదారుల నుంచి ఈపిఓఎస్ పరికరంలో అథెంటికేషన్ తీసుకుని కార్డులు పంపిణీ చేస్తారు.

వృద్ధులు, వికలాంగులు మరియు అవసరమైన వారికి జి ఎస్ డబ్ల్యు ఎస్ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి కార్డులు అందిస్తారు, వారి అక్నాలెడ్జ్మెంట్ను( జి ఎస్ డబ్ల్యు ఎస్) మొబైల్ యాప్లో తీసుకుంటారు.


లి ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు డ్యాష్బోర్డ్ ద్వారా పర్యవేక్షిస్తారు, దీనిలో రియల్ టైం అప్డేట్లు కనిపిస్తాయి.

**స్మార్ట్ రైస్ కార్డులో ఉండే సమాచారం:**

కుటుంబ సభ్యుల వివరాలు: పేరు, లింగం, వయస్సు, యజమానితో సంబంధం, మరియు ఈ కే వై ఎస్ స్థితి.

రేషన్ అర్హతలు: సరుకులు మరియు వాటి పరిమాణం.

రేషన్ డ్రా చేసిన స్థితి: తీసుకున్న రేషన్ పరిమాణం, షాప్ వివరాలు, మరియు సమయం.




ఈ కార్డుల పంపిణీలో పారదర్శకత ఉండేలా చూసేందుకు, కార్డుల ప్రింటింగ్ నుంచి లబ్ధిదారులకు చేరే వరకు డిజిటల్ ట్రాకింగ్ ఏర్పాటు చేశారు. దీనివల్ల కార్డులు దుర్వినియోగం కాకుండా, ఆలస్యం లేకుండా సరైన లబ్ధిదారులకు చేరుతాయి.

**పంపిణీ ప్రక్రియ:**

ప్రింటర్ల నుంచి కార్డులు మండల కార్యాలయాలకు, అక్కడి నుంచి మొబైల్ యాప్లో డిజిటల్ అక్నాలెడ్జ్మెంట్ ద్వారా ఫెయిర్ ప్రైస్ షాపులకు (ఎఫ్ పి ఎస్) పంపిస్తారు.

ప్రతి ఎఫ్ పి ఎస్ ఒక జి ఎస్ డబ్ల్యు ఎస్ ఉద్యోగిని కేటాయించారు, వీరు పంపిణీని పర్యవేక్షిస్తారు.

జిల్లాల వారీగా పంపిణీ షెడ్యూల్:

పలు జిల్లాల్లో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ఈ కింద ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభమవుతుంది:

ఆగస్టు 25, 2025 నుంచి: నెల్లూరు, విజయనగరం, ఎన్టీఆర్, తిరుపతి, విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, చిత్తూరు, కాకినాడ జిల్లాలలో కార్డుదారులకు అందిస్తారు.

ఆగస్టు 30, 2025 నుంచి: గుంటూరు, ఏలూరు, అనంతపురము, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాలలో స్మార్ట్ కార్డులను అందజేస్తారు.

సెప్టెంబర్ 6, 2025 నుంచి: డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, బాపట్ల, పల్నాడు, వై.ఎస్.ఆర్. కడప, అన్నమయ్య జిల్లాలలో పంపిణీ చేస్తారు.

## పంటలలో తెగుళ్ళ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

తుగ్గలి:ఉదయం న్యూస్:



కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి దీంతో పంట పొలాల్లో నీరు నీరు నిలిచి ఉంటే పంటలు దెబ్బ తినే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఉద్యాన పంటల్లో నీరు నిలువ ఉంటే పంటలు పంటలు తెగులు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని మండల వ్యవసాయ సురేష్ కుమార్ యాదవ్ రైతులకు తెలియజేశా. పంటల సాగులో రైతులు తీసుకోవలసిన పలు జాగ్రత్తలను ఆయన సోమవారం రోజున వ్యవసాయ శాఖ కార్యాలయం నందు రైతులకు వివరించారు.పంట పొలాల్లో ఉన్న నీటిని,నిలువ ఉన్న అదనపు నీటిని బయటికి పంపవలెను.మొక్కలు బలంగా ఉండడానికి పోషకాలను పెంచాలని రైతులకు ఆయన తెలియజేశారు.మచ్చ తెగుళ్లు,వేరు కుళ్ళు తెగులు తట్టుకోవడానికి 500 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను 20 కేజీల ఇసుకలో కానీ లేదా యూరియాలో కానీ కలిపి చల్లుకోవలెను.పై పాటుగా 19:19:19 ఐదు గ్రాములు లీటర్ నీటికి మరియు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవలెను.మచ్చ తెగుళ్లు రాకుండా,వేరు కుళ్ళు తెగులు రాకుండా ఉండడానికి ముందస్తుగా రీడోమిల్ గోల్డ్ 1.5 గ్రాములు,లామ్డా సైలోత్రిన్ 1 వన్ మిల్లీలీటర్ కలిపి పిచికారి చేసుకోవలెను.నాలుగు రోజుల తరువాత మెట్రైలాక్సిల్ మూడు గ్రాములు లీటర్ నీటికి 13 0 45 – 5 గ్రాములు లేదా కె ఎం ఎస్ –3 మూడు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని,మొక్కలు వాడిపోయి తలలు వాల్సినట్లు అయితే లీటన్నీటికి 5 మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలని,కాపుతో ఉండి వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదల చుట్టూ మట్టిని ఎగదోయాలి నేల అదునకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర ఖుషి చేసుకోవాలని,పై పాటి ఎరువుగా అదనంగా 30 కిలోల యూరియా 15 కిలోల పొటాషియం 200 కిలోల వేపపిండి వేసుకోవాలని,పంటను బాక్టీరియా ఆకుమచ్చ వంటి తెగుళ్ల ఆశించి అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా పది లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆర్సి క్లోరైడ్,ఒక గ్రామ్ సేఫ్తో సైక్లిన్ మందును కలిపి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ యాదవ్ రైతులకు తెలియజేశారు.

## జిల్లా టాపర్ లావణ్యను సన్మానించిన వైసిపి నాయకులు



తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని గల జి.ఎర్రగుడి గ్రామంలో బొల్లం పెద్ద పుల్లయ్య,బోల్లం కృష్ణవేణి దంపతుల కుమార్తె బొల్లాం లావణ్య ఎండిఎస్సి 94.53202 మార్కులు సాధించి జిల్లాలోనే టాపర్ గా నిలిచిన బి.లావణ్య ను మండల వైసిపి నాయకులు ఆమెను సన్మానించారు. లావణ్య తమ సొంత గ్రామమైన జి.ఎర్రగుడి గ్రామంలో ఒకటో తరగతి నుంచి 4వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి,ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఏపీఆర్ఎస్ అరెకల్ పాఠశాలలో ఇంటర్మీడియట్,ఏపీఆర్జేసీ బనవాసి నందు డైట్ మరియు బి తాండ్రపాడు కళాశాల

యందు విద్యను అభ్యసించారు.విద్య మొత్తం ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ప్రభుత్వ కొలువు సంపాదించిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,వైఎస్ఆర్సిపి నాయకులు డీలర్ దేవేందర్ రెడ్డి,లక్ష్మీ తండా రాష్ట్రపతి చంద్ర నాయక్,కృష్ణ నాయక్,పుల్లారెడ్డి యాదవ్,రాముడు, బసినేపల్లి గోపాల్ లు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో లావణ్యను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్ కోసం రేవంత్ సర్కార్‌ను ప్రశంసించిన కేటీఆర్!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణను ఏఐ క్యాపిటల్ మార్చేందుకు రేవంత్ ప్రభుత్వం ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకుంటోందని కేటీఆర్ సర్టిఫికెట్ ఇచ్చారు. కాస్త ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. త్వరలో ఇండియాలో కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లుగా ఓపెన్ఏఐ వ్యవస్థాపకుడు శామ్ అల్టమన్ ట్విట్టర్ లో ప్రకటించారు. కేటీఆర్ వెంటనే ఆయనను హైదరాబాద్ కు ఆహ్వానించారు. హైదరాబాద్ సరైన డెస్టినేషన్ అవుతుందని.. హైదరాబాద్ ఉన్న ప్రత్యేకతలు, ఇక్కడ ఉన్న ప్రపంచప్రసిద్ధ కార్యాలయాల గురించి చెప్పారు.

అంత వరకూ బాగానే ఉంది కానీ, తాను ప్రభుత్వం లాగా ఆహ్వానించడం లేదని, తమది మాజీ ప్రభుత్వమని సంకేతాలు ఇవ్వాలి కాబట్టి తమ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా, తెలంగాణను ఏఐ క్యాపిటల్ గా మార్చేందుకు ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయన్నారు. తాము 2020ను ఏఐ ఇయర్ గా ప్రకటించి చాలా కీలక నిర్ణయాలను తీసుకున్నామని గుర్తు చేసుకున్నారు.

హైదరాబాద్ కోసం కేటీఆర్ మంచి ప్రయత్నం చేశారు. తాను అధికారంలో లేకుండా తెలంగాణ కోసం.. హైదరాబాద్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయంగా ఎన్ని విబేధాలున్నా, రాష్ట్రానికి మేలు జరిగే అంశంలో పెట్టుబడులు వచ్చే అంశంలో కేటీఆర్ తన వంతు సాయం చేస్తున్నారు. గుడ్డిగా వ్యతిరేకించడం ఉండదని, పొలిటికల్ పాలసీలు ఎలాంటి సమస్యలు తీసుకు రావని ఆటోమేటిక్ గా సందేశం ఇస్తున్నారు. అదే ఏపీలో అయితే ఇస్తామంటే రావొద్దు అని మెయిల్స్ పెట్టె రాజకీయం నడుస్తూంటుంది. కానీ తెలంగాణలో మాత్రం భిన్నం.

## అన్నదాత ఆనందంగా వుండాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరెడ్డి

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



రైతుల ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమంతో రైతుల అభ్యున్నతికి పాటుపడిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వందలాది రైతులతో రైతు సంబర సభను నిర్వహించారు. ఆత్మకూరు నంద్యాల టర్నింగ్ నుంచి 200 ట్రాక్టర్లతో, పెద్ద ఎత్తున రైతాంగంతో భారీ ర్యాలీ నిర్వహించి మార్కెట్లో బహిరంగ సభను చేపట్టారు. నామినేటెడ్ పోస్టులు పొందిన మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగల కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీశైలం నియోజకవర్గానికి ప్రధాన మూలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొలువైన శ్రీశైలా ని మార్కాపురం జిల్లా లో కలపాలని అక్కడి ప్రజలు లేవనెత్తిన ప్రతిపాదనను నియోజకవర్గ ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని అలా జరగకుండా గట్టిగా పోరాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నామని అందులో భాగంగానే రాష్ట్ర మంత్రి పర్యటనలో అటవీ సిబ్బంది తమ వాహనాలను ఆపారన్నారు. అక్కడ వారికి శ్రీశైలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి చూపించే ప్రయత్నం చేశామన్నారు. వైసీపీ నేతలు వాస్తవాలు తెలియకుండా తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, వారందరిపై న్యాయబద్ధంగా పోరాటం చేస్తామన్నారు. అన్ని విధాల నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని , దశలవారీగా అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన పాలనందిస్తామన్నారు.

బైట్...
బుడ్డ రాజశేఖర్ రెడ్డి
శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే.

# దివ్యాంగుల పెన్షన్ తొలగింపు దుర్మార్గం %-% కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆవేదన వ్యక్తం...

**ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడే పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్...**

**కడప నియోజకవర్గంలోనే 700కి పైగా దివ్యాంగుల పెన్షన్లు తొలగించిన కూటమి ప్రభుత్వం**




వైఎస్ఆర్ కడప, (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో మరియు బాధిత దివ్యాంగులు ఈరోజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 నుండి 20 సంవత్సరాలుగా పెన్షన్ తీసుకుంటున్న దివ్యాంగులను, ఇటీవల ఏర్పడిన టిడిపి%జనసేన%-%బిజెపి కూటమి ప్రభుత్వం పెన్షన్ జాబితాల నుంచి తొలగించిందని వారు ఆరోపించారు. "మేము ఎటువంటి పని చేయలేని పరిస్థితుల్లో ఉన్నాము. కుటుంబానికి భారంగా మారకుండా, స్వయంగా జీవించేందుకు ఆ పెన్షన్ మాత్రమే ఆధారంగా ఉంది. ఇప్పుడు ఆ సహాయం కూడా తీసేయడం అమానుషం, అన్యాయం."అలాగే, పూర్వం 100% వైకల్యం ఉన్నట్లు గుర్తించిన వారికి ఇప్పుడు 40%కి తగ్గిస్తూ ఇవ్వడమూ తీవ్రంగా నొప్పించింది. ఇది నిర్వాహక వ్యవస్థలో మానవతా విలువలున్నాయా అనే సందేహం కలిగిస్తోంది.సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలు సెప్టెంబర్ నెల నుంచి పెన్షన్ తొలగించినట్టు నోటీసులు ఇచ్చారు. దివ్యాంగుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణం స్పందించి, పెన్షన్‌లను తిరిగి పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి గారు, దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు అహ్మద్ బాషా (సాజన్), దివ్యాంగుల విభాగం నగర అధ్యక్షుడు కరీముల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా మరియు నగరం అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా గారికి వినతి పత్రం అందజేసిన ఏఐవైఎఫ్ పత్తికొండ మండల కార్యదర్శి అల్తాఫ్

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్



)పత్తికొండలో రోడ్డు వెడల పనులు ప్రారంభించాలి

పందికోన గ్రామానికి ఆనుకుని ఉన్న హంద్రీ నివా కాలవకు ఒక కిలోమీటర్ మేర కంచన్ ఏర్పాటు చేయాలిఆయన మాట్లాడుతూ పత్తికొండ లో రోడ్డు వెడల్ పనులు కొనసాగించాలని రోడ్డు చిన్నగా ఉండటం వలన గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు ఇబ్బందిగా ఉందని ట్రాఫిక్ జామ్ కారణం వలన చాలామంది ఇబ్బందులు పడుతున్నారని ఇంతకుముందు ఒక వృద్ధురాలు ఒక చిన్న పాప రోడ్డు యాక్సిడెంట్ లో పత్తికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చనిపోవడం జరిగిందని గత ప్రభుత్వంలో రోడ్డు శాంక్షన్ అయినా ఆ పనులు సక్రమంగా చేయకపోవడం మధ్యలోనే ఆపివేయడం జరిగిందని ఎన్ని ప్రభుత్వాలు మారిన రోడ్డు, వెడల్పు పనులు మాత్రం పట్టించుకోవడంలేదని అలాగే పందికోన గ్రామానికి ఆనుకొని హంద్రీనీవా కాలువ ప్రవహిస్తుందని కేవలం కాల్వకు రోడ్డుకు ఒక మీటర్ మాత్రమే ఉందని ఇంతకుముందు ఒక ఎద్దుల బండి ఒక పాప బైక్ మీద నుండి కాలువలోకి పడి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ విషయంపై పత్తికొండ ఆర్డిఓ గారికి వినతిపత్రం ఇచ్చిన స్పందించకపోవడంతో ఈరోజు కర్నూలు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఇప్పటికైనా కర్నూలు జిల్లా కలెక్టర్ గారు స్పందించి పత్తికొండలో రోడ్డు వెడల్ పనులు పందికోన కాలువ పక్కన ఒక కిలోమీటర్ మేరా కంచన ఏర్పాటు చేసి ప్రజలకు ప్రాణాలను కాపాడని వారు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రమేష్ కొత్తపల్లి శ్రీరాములు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

# కడప పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



కడప నగరంలోని హరిత హోటల్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంట్ మెయిన్ కమిటీ, అనుబంధ కమిటీ నియామకాలు చేపట్టబడ్డాయి. సమావేశానికి జోనల్ ఇన్‌చార్జి బీదా రవిచంద్ర గారు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి గారు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మ చౌదరి గారు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు కూడా పాల్గొన్నారు. అదేవిధంగా కడప జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి ముఖ్యనాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.నాయకులు మాట్లాడుతూ %-% పార్లమెంట్ స్థాయి కార్యకలాపాలలో క్రమబద్ధత, సమన్వయం అవసరమని, కొత్తగా నియమించబడిన మెయిన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలం గ్రామాల నుండి పార్లమెంట్ స్థాయికి మరింత విస్తరించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశం ద్వారా పార్లమెంట్ స్థాయి నాయకత్వం బలపడుతుందని, కార్యకర్తలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆర్ట్స్ కళాశాలలో నెట్ వర్క్ టవర్ ను తొలగించాలని కదం తొక్కిన విద్యార్థులు......



కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)

సోమవారం:-DSF, PDSO, RPSF విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రోడ్డున బైఠాయించిన విద్యార్థులుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి PDSO రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ DSF జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ RPSF జిల్లా అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ.....విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.

కాలేజ్ మైదానంలో టవర్ ఉండటం వల్ల విద్యా వాతావరణం ప్రభావితం అవుతోందని వారు తెలిపారు.

ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ ఈ విషయం పైన చొరవ చూపి వెంటనే స్పందించాల్సినటువంటి విషయం తక్షణమే టవర్‌ను తొలగించాలని, వారు హెచ్చరించారు.ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన నెట్ వర్క్ టవర్‌ను తక్షణమే తొలగించాలని

డీ.ఎస్.ఎఫ్, పీ.డీ.ఎస్.ఓ, ఆర్.పీ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

ఒకవేళ ఆ టవర్ ను తొలగించ లేకపోతే విద్యార్థులు అందరినీ సమీకరించి రానున్న రోజుల్లో బందుకు పిలుపునిస్తామని విద్యార్థి సంఘాలుగా ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ కు హెచ్చరిస్తున్నాము వేలాది మంది విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని రేడియేషన్ సంబంధించి విద్యార్థులు అనారోగ్యాలకు

ఇబ్బంది పరిస్థితి ఉంటుంది కాబట్టి ఏదైతే టవర్ కట్టినారు

తక్షణమే తొలగించాలని ప్రత్యేకంగా మరొకసారి డిమాండ్ చేస్తున్నాము.... ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు షకీల్ వినీల్ రాజ్ కుమార్ నవీన్ వినోద్ మురళి తదితరులు పాల్గొనడం జరిగింది.



# బ్యాట్ కోసమే బాలికను చంపేశాడు..

**ఆ లెటర్ పాతది..**

కూకట్‌పల్లి: మైనర్ బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పదో తరగతి చదువుతున్న బాలుడు సహస్రను దారుణంగా హత్య చేశాడు. ఇక ఈ కేసు విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాలుడు పక్కా పథకం ప్రకారమే బాలిక సహస్రను హత్య చేశాడని.. ఆ తర్వాత తన గురించి ఎవరికి తెలియకుండా.. ఎంతో తెలివిగా వ్యవహరించి తమనే బురిడీ కొట్టించాడని పోలీసులు తెలిపారు. ఇక ఈకేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్‌లు కీలక వివరాలు వెల్లడించారు.

సమావేశంలో మాట్లాడుతూ.. మృతురాలు ఇంట్లో ఉన్న బ్యాట్ దొంగతనం చేయడం కోసమే నిందితుడు వారి ఇంటికి వెళ్లాడని తెలిపారు. నిందితుడైన బాలుడు.. సహస్ర వాళ్ల ఇంట్లో కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ని తీసుకుని బయటకు వస్తుండగా.. అక్కడే కూర్చుని టీవీ చూస్తున్న సహస్ర అతడిని చూసి దొంగా.. దొంగా అని అరిచిందని.. దీంతో కంగారుపడ్డ బాలుడు.. సహస్ర అరుపులు ఎవరైనా వింటే వచ్చి తనను చూస్తారని భయపడి ఆమెను కిందకు తోశాడని తెలిపారు. ఆ వెంటనే తన దగ్గర ఉన్న కత్తితో సహస్రపై విచక్షణారహితంగా దాడి చేసి చంపేశాడని పోలీసులు వెల్లడించారు.

ఆ తర్వాత నేరం కప్పిపుచ్చుకోవడానికి బాలుడు చాలా తెలివిగా వ్యవహరించాడని పోలీసులు తెలిపారు. హత్యకు వాడిన కత్తిని కడిగి దాచాడని.. అలానే తన టీ షర్ట్‌పై రక్తపు మరకలు పడ్డాయని.. తల్లిదండ్రులకు తెలియకుండా వాటిని కవర్ చేసుకుని ఇంట్లోకి వెళ్లి.. స్నానం చేసిన తర్వాత షర్ట్‌ని వాషింగ్ మెషిన్‌లో వేసినట్లు వెల్లడించారు. ఇక బాలుడి వద్ద దొరికిన లేటర్ ఇప్పుడు రాసింది కాదని.. ఎప్పుడో నెల క్రితం రాశాడని.. పోలీసులు తెలిపారు. విచారణ సందర్భంగా నిందితుడు పోలీసులను తప్పు దారి పట్టించాడని చెప్పుకొచ్చారు.

అయితే బాలుడు కేవలం బ్యాట్ దొంగతనం కోసమే బాలిక ఇంటికి వెళ్లాడని.. డబ్బులు దొంగతనం చేయలేదని పోలీసులు తెలిపారు. అలానే బాలుడు స్కూల్‌కి సరిగా వెళ్లేవాడు కాదని.. యూట్యూబ్, ఓటీటీల్లో క్రైమ్, థ్రిల్లర్ మూవీలు చూసి.. తనదైన లోకంలో ఉండే వాడని.. వాటి ప్రభావంతోనే దొంగతనానికి ప్లాన్ వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద కత్తి, లేఖ దొరికిందని తెలిపారు. అయితే బాలుడి తల్లి ముందుగానే దీని గురించి నిందితుడిని ప్రశ్నించిందని.. అప్పుడు నిందితుడు నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావని అన్నాడని నిందితుడి తల్లి తెలిపిందని పోలీసులు చెప్పుకొచ్చారు.

# యూరియా సమస్యకు చెక్ పెట్టేందుకు కీలక చర్యలు



తెలంగాణ: యూరియా కొరత రైతులు, రాజకీయ నాయకుల మధ్య చిచ్చు పెడుతోంది. యూరియా కోసం రైతులు క్యూలలో పడిగాపులు కాస్తున్నారు. ఈ అంశంలో విపక్షాలు ప్రభుత్వ అసమర్థతను ఎత్తి చూపుతున్నాయి. ఈ సమస్యపై కాంగ్రెస్ కేంద్రంపై విమర్శలు చేస్తుండగా.. బీజేపీ నేతల కాంగ్రెస్ మీద ఆరోపణలు చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించ డానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రంగంలోకి దిగారు. కీలక చర్యలకు ఉపక్రమించారు. ప్రస్తుతం తెలంగాణలో రైతంగాన్నే కాక రాజకీయాల్లో కూడా యూరియా సమస్య ప్రకంపనలు సృష్టిస్తోంది. యూరియా కోసం రైతులు.. క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్నారు. దీనిపై విపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నాయి. ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం అని మండిపడుతున్నాయి. అయితే తమ విన్నపాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేంద్రం ప్రభుత్వం సరిపడా యూరియా సరఫరా చేసిందని.. రాష్ట్ర ప్రభుత్వమే దాన్ని బ్లాక్‌లో అమ్ముకుంటుందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. అన్నదాతలు కూడా యూరియా కొరత మీద ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

యూరియా సమస్య తీవ్రమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దీని పరిష్కారం కోసం రంగంలోకి దిగింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక చర్యలకు పూనుకున్నారు. యూరియాను సరఫరా చేయడంలో ఆలస్యానికి తావు లేకుండా.. దాన్ని వెంట వెంటనే కేంద్రాలకు తరలించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. దీంతో పాటు కొన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్స్ మధ్య పోటీ ఏర్పడి.. యూరియా రవాణా నిలిచిపోయింది. దీంతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ట్రాన్స్‌పోర్ట్ సమస్యను స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు.

దక్షిణ అమెరికాను వణికించిన భూకంపం

అలానే రాష్ట్రంలోని రామగుండం యూరియా ఫ్యాక్టరీ యాజమాన్యంతో కూడా మంత్రి తుమ్మల నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. నేడు అనగా శనివారం నాడు మంత్రి తుమ్మల రామగుండం ఫ్యాక్టరీ ఎండీని కలవనున్నారు. కాగా, సాంకేతిక సమస్య కారణంగా రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇక్కడ యూరియా ఉత్పత్తి ప్రారంభం అయితే.. రాష్ట్రంలో యూరియా సమస్య కొంత్రైనా తీరే అవకాశం ఉందని సర్కార్ భావిస్తోంది. ఆ దిశగా చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతోంది.

తెలంగాణ అన్నదాతలు ఎదుర్కొంటున్న యూరియా సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు వేదికగా గళమెత్తారు. యూరియా సమస్యను పరిష్కరించాలంటూ.. రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళనకు దిగారు. ప్రియాంక గాంధీ కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలానే బీఆర్ఎస్ ఎంపీలు కూడా యూరియా సమస్యను పరిష్కరించాలంటూ కేంద్రాన్ని కోరారు. ఈ క్రమంలో రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర గురువారం ఢిల్లీలో కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రి జేపీనడ్డాను కలిసి.. తెలంగాణలో తీవ్రమవుతున్న యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు.

# ఆ శాఖలో 1,623 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

తెలంగాణ: ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలను మెరుగుపరచడానికి వైద్యారోగ్య శాఖ 1,623 వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. టీవీవీపీ, ఆర్టీసీ ఆసుపత్రులలో ఈ నియామకాలు జరగనున్నాయి. మరోవైపు, రెవెన్యూ శాఖలో 217 కొత్త పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది, వీటిని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయనున్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవల మెరుగుదల కోసం ఒక ముఖ్యమైన అడుగు వేసింది. వైద్యారోగ్య శాఖ పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆర్టీసీ ఆసుపత్రులలో మొత్తం 1,623 వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో టీవీవీపీ ఆసుపత్రుల్లో 1,616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో ఏడు పోస్టులు ఉన్నాయి.

ఈ ప్రకటనను వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు శుక్రవారం విడుదల చేసింది ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబరు 8 నుంచి సెప్టెంబరు 22 వరకు అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులను మల్టీజోన్-1 (858), మల్టీజోన్-2 (765) పరిధిలో భర్తీ చేయనున్నారు. వివిధ స్పెషలిస్టుల పోస్టులు కూడా ఈ నోటిఫికేషన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ నియామకాల ద్వారా ఎంపికైన వైద్యులు ప్రైవేటు ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నియామకాలు పూర్తయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న తీవ్రమైన వైద్యుల కొరత తీరుతుంది. ప్రస్తుతం, టీవీవీపీ పరిధిలోని 178 ఆసుపత్రుల్లో మొత్తం 4,357 వైద్యుల పోస్టులు మంజూరైనప్పటికీ, కేవలం 1,369 మంది రెగ్యులర్, 565 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ తాజా నియామకాలతో పల్లె ప్రజలకు వైద్యసేవలు అందించే జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల లభ్యత గణనీయంగా పెరుగుతుంది.

# ఒకటి రెండేళ్లకు పరిమితం కాదన్న కమిషనర్ రంగనాథ్..



హైదరాబాద్: హైడ్రా ఎంత పెద్ద సంచలనంగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్లాట్స్, ఫ్లాట్స్ కొనే వారు ఇప్పుడు అన్ని పత్రాలు ఉన్నా.. హైడ్రా నుంచి అప్రూవల్ తీసుకున్నారా లేదా..? అనేది అడుగుతున్నారు అంటే హైడ్రా ఎఫెక్ట్ ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ కట్టడాలను కూల్చడం.. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని భవనాల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కమిషనర్ చెప్పుకొచ్చాడు. అందుకే హైదరాబాద్‌లో ఇళ్లను కొనే వారు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన అవసరం ఉందని కమిషన్ పేర్కొన్నారు.

పేరు తప్పనిసరిగా వినిపిస్తోంది. ఒక స్థలం, ఫ్లాట్ లేదా భవనం కొనుగోలు చేసే సమయంలో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా.. "హైడ్రా అప్రూవల్ ఉందా?" అనే ప్రశ్నను కొనుగోలు దారులు తప్పనిసరిగా అడుగుతున్నారు. దీని ద్వారా హైడ్రా ప్రభావం ఎంత విస్తృతమైందో అర్థమవుతుంది. అక్రమ నిర్మాణాలను కూల్చడమే కాకుండా, చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో భవనాల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "హైడ్రా ఒక తాత్కాలిక చర్య కాదు.. ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాల వరకు ఉండి వెళ్లిపోయేది కాదని స్పష్టం చేశారు. దాదాపు వందేళ్ల ముందుచూపుతో ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆరు చెరువు లను అభివృద్ధి చేస్తున్నాం. గతంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పేరుతో కొందరు ఆక్రమణలు చేసేందుకు ప్రయత్నించారు. వాటిని సాంకేతిక ఆధారాలతో గుర్తించి ఎఫ్‌టీఎల్ సరిహద్దులు ఖరారు చేస్తున్నాం" అని తెలిపారు. చెరువుల వద్ద భూముల ధరలు కోట్లు పలుకుతున్న నేపథ్యంలో ఆక్రమణలు పెరుగుతున్నా.. హైడ్రా వాటిని అడ్డుకుంటోందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో నాలాలను కూడా అధికారికంగా నోటిఫై చేయడం ప్రారంభమైందని కమిషనర్ వివరించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా ప్రజల భద్రత, ప్రభుత్వ భూముల రక్షణే హైడ్రా ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని అన్ని చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ఈ ఏడాదిలో పూర్తి చేయాలని ప్రణాళిక రూపొం దించారు. గత ఏడాది కాలంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ హైడ్రా వెనక్కి తగ్గలేదని.. కూకట్‌పల్లి నల్ల చెరువు పునరుద్ధరణ దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. నగరంలో వరదల సమస్య తగ్గించ డంలో.. పర్యావరణాన్ని కాపాడడంలో, ప్రజలలో నమ్మకం పెంపొందించడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టమైంది. ఈ ఏడాది బతుకమ్మ వేడుకలను బతుకమ్మ కుంటలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ పరిసర ప్రాంతాలను ఇటీవల కమిషనర్ సందర్శించారు. చుట్టూ గ్రీనరీ ఉండాలని అధికారులను ఆదేశించారు.

# మహిళలకు బతుకమ్మ పండుగ కానుక..

తెలంగాణ: దసరా అంటే తెలంగాణలో చాలా పెద్ద పండుగ. దసరా సందర్భంగా తెలంగా ణలో ఎంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. అందుకే ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం సొంత గ్రామాలకు చేరుకుంటారు. కుటుంబంతో కలిసి సంతోషంగా పండుగ చేసుకుంటారు. ఇక దసరా పెద్ద పండుగ కావడంతో ప్రభుత్వాలు కూడా పండుగ వేళ ప్రత్యేకంగా కానుకలు ఇస్తుంటాయి. ఈక్రమంలో తాజాగా బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు సర్కార్ మంచి బహుమతి అది కూడా రెండు ఇవ్వాలని భావిస్తోంది.



ఈసారి కాంగ్రెస్ గవర్నమెంట్ ఇందిరమ్మ చీరల పేరుతో మహిళలకు బతుకమ్మ కానుక ఇవ్వనుంది. ప్రభుత్వం మహిళా పొదుపు సంఘాలకు అందించే 'ఇందిరమ్మ' చీరల ఉత్పత్తిని వేగవంతం చేసింది. పొదుపు సంఘాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి రెండు చీరలను ఉచితంగా పండుగ కానుకగా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. ఇందుకోసం సిరిసిల్ల నేతన్నలకు సర్కార్ ఆర్డర్ ఇచ్చింది. మహిళలకు పంపిణీ చేయడం కోసం 65 లక్షల చీరల తయారీకి ఆదేశించింది. ఇందుకు గాను 2 విడతల్లో 9 కోట్ల మీటర్ల వస్త్రం అందించింది. సిరిసిల్ల పట్టణంలో నేత కార్మికులు అధికంగా ఉంటారు. ఎన్ని కల వేళ కాంగ్రెస్ పార్టీ.. వీరికి సంవత్సరం అంతా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. దీనిలో భాగంగా ఫిబ్రవరిలోనే 'ఇందిరా మహిళా శక్తి' స్కీమ్ లో భాగంగా చీరలు తయారు చేసేందుకు ఆర్డర్ ఇచ్చింది. ఇందుకోసం రూ.318 కోట్లు కేటాయించింది. కూలీ ఖరారు అనంతరం.. ఏప్రిల్ నుంచి ఇందిరమ్మ చీరలు ఉత్పత్తిలో వేగం పెరిగింది. ఈ పథకం ద్వారా సుమారు 6 వేల మంది కార్మికులు నెలకు 20 వేల రూపాయల చొప్పున సంపాదించుకుంటూ ఉపాధి పొందుతున్నారు.

# నాగార్జునసాగర్, మంత్రాలయానికి ప్రత్యేక సర్వీసులు..

తెలంగాణ: కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండటంతో నాగార్జున సాగర్‌కు పర్యాటకుల తాకిడి పెరిగింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్ నుండి నాగార్జున సాగర్‌తో పాటు శ్రీరంగాపురం, మంత్రాలయానికి ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రకటించింది. మియాపూర్ నుండి నాగార్జునసాగర్, ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఒకరోజు టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. అలాగే, ఎంజీబీఎస్ నుండి శ్రీరంగాపురం, మంత్రాలయానికి రెండు రోజుల టూర్ ప్యాకేజీని ప్రారంభించింది. ఈ టూర్ ప్యాకేజీలు పర్యాటకులకు, భక్తులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తాయి. నాగార్జున సాగర్ 26 గేట్లను పైకి ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతో సాగర్ ప్రాజెక్టు జలకళను సంతరించుకోగా.. పర్యాటకులు ఆ సుందర దృశ్యాలను చూసేందుకు క్యూ కడుతున్నారు. ఈనేపథ్యంలో హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్ వెళ్లాలనుకునే పర్యాటకులకు తెలంగాణ ఆర్టీసీ తీపి కబురు చెప్పింది. సాగర్‌తో పాటు శ్రీరంగాపురం, మంత్రాలయానికి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతూ టూర్ ప్యాకేజీలను ప్రకటించింది. ఈనెల 24వ తేదీ (ఆదివారం) ఉదయం 5 గంటలకు మియాపూర్ నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుంది. ఈ టూర్‌లో పర్యాటకులు నాగార్జునసాగర్‌తో పాటు ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించవచ్చు. రాత్రి 8 గంటలకు తిరిగి మియాపూర్‌కు చేరుకుంటారు. ఒక్కొక్కరికి రూ.1200 చొప్పున ఛార్జీ నిర్ణయించారు. టికెట్ బుకింగ్ లేదా ఇతర వివరాల కోసం 85003 09052 నంబర్‌లో సంప్రదించవచ్చు. భక్తుల కోసం టీఎస్‌ఆర్టీసీ డిపో-1 మేనేజర్ వేణుగోపాల్ శ్రీరంగాపురం, మంత్రాలయానికి ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించారు. ఈ బస్సు సర్వీసు ఈ నెల 30న ఉదయం 5 గంటలకు ఎంజీబీఎస్ నుంచి బయలుదేరుతుంది. ఇది రెండు రోజుల యాత్ర కానుంది. శ్రీరంగాపురంలోని రంగనాయక దేవాలయం, బీచుపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయం (కృష్ణా నది ఒడ్డున), ఐదో శక్తిపీఠంగా భావించే జోగులాంబ అమ్మవారి దేవస్థానం, తుంగభద్ర నది ఒడ్డున ఉన్న మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దేవాలయాలను ఈ ప్యాకేజీలో భాగంగా దర్శించుకోవచ్చు.

# ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గుడ్‌న్యూస్..

తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం రాగి జావ పంపిణీ చేయనుంది. శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమం కొనసా గుతోంది. దీనికి ప్రభుత్వం రూ.14 కోట్లు కేటాయించింది. విద్యా ర్థులకు రాగి జావ అందించినందుకు వంట కార్మికులకు ప్రోత్సా హకంగా ఒక్క స్టూడెంట్‌కు రూ. 25 పైసలు ఇవ్వనున్నారు. రాష్ట్రం లోని సర్కారు పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల ఆరోగ్యానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు రాగి జావ అందించనున్నారు. గత రెండేళ్లుగా ఈ రాగి జావ పంపిణీ కార్యక్రమం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సహకారంతో కొనసాగుతోంది. ఈ ప్రతిపాదనపై విద్యాశాఖ రెండు నెలలుగా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సర్యం చేసింది. ఈ విషయంపై పత్రికల్లో వార్తా కథనాలు రావడం తో స్పందించిన విద్యాశాఖ.. ఆ 40 శాతం వ్యయాన్ని భరించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయంతో రాగి జావ పంపిణీ కార్యక్రమం మరింత పటిష్టంగా అమలు కానుంది. రాగి జావ పంపిణీ పథకానికి ఏడాదికి సుమారు రూ.37 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా సుమారు రూ.14 కోట్లు ఇవ్వనుంది. ఇది వారికి అవసరమైన పోషకాలను అందించి, ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది.

# ఆగస్టు 27 వరకు ఆ మార్గాలు బంద్

**భారీ రద్దీ కారణంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేటి నుంచి అనగా శనివారం ఉదయం 7 గంటల నుంచి ఆగస్టు 27 బుధవారం రాత్రి 10 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ వెల్లడించారు.**

హైదరాబాద్: వినాయక చవితి సందడి మొదలైనం ది. ఆగస్టు 27 వినాయక చవితి నేపథ్యంలో విగ్రహాల కొనుగోలు, తరలింపు కోసం ఎక్కడెక్కడి నుంచో తరలి వస్తుంటారు. ఈక్రమంలో వినాయక విగ్రహాలకు ఫేమస్ అయిన ధూల్‌పేట ప్రాంతంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ అధికారులు ధూల్‌పేట ప్రాంతంలో ఆంక్షలు విధించారు. నేటి నుండి ఆగస్టు 27 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. వాహనదారులు దీన్ని గమనించి అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని చెబుతున్నారు.

హైదరాబాద్ మహానగరంలో నిత్యం ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది. అలానే భాగ్యనగరంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు తవ్వకాలు, నిర్మాణాలు వంటివి జరుగుతూనే ఉంటాయి. అప్పుడప్పుడు కొన్ని ప్రత్యేక దినాల్లో పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తారు. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్ వాసులకు అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. నగరంలో నేటి నుంచి ఆగస్టు 27 వరకు.. నాలుగు రోజుల పాటు పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆగస్టు 23, అనగా శనివారం నుంచే ఈ ఆంక్షలు అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. మరి ఎందుకు ఈ ఆంక్షలు విధించారు.. ఏఏ మార్గాల్లో ఇవి అమల్లో ఉంటాయి.. అనే వివరాలు మీకోసం..

నగరంలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి పండుగ సంబరం మొదలైంది. వినాయక విగ్రహాల కోసం నగరానికి వచ్చే వారి సంఖ్య భారీగా ఉంటుంది. ఇప్పటికే పలువురు నగరానికి వచ్చి విగ్రహాలను తీసుకెళ్తున్నారు. ఇక పండగ నాడు, ముందు రోజు నగరానికి వచ్చే వారి సంఖ్య భారీగా ఉంటుంది. మరీ ముఖ్యంగా వినాయక విగ్రహాలకు ఫేమస్ అయిన ధూల్‌పేటలో గణేశ్ విగ్రహాల విక్రయం, కొనుగోలు, తరలింపు జోరుగా సాగుతుంటుంది. భారీ రద్దీ కారణంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేటి నుంచి అనగా శనివారం ఉదయం 7 గంటల నుంచి ఆగస్టు 27 బుధవారం రాత్రి 10 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ వెల్లడించారు.

**ట్రాఫిక్ ఆంక్షలు ఉండే ప్రాంతాలు..**

ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో బోయిగూడ నుంచి గాంధీ



విగ్రహం వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మార్గంలో ఆగస్టు 23 నుంచి 27 వరకు సాధారణ వాహనాలకు అనుమతి ఉండదు. వినాయక విగ్రహాలను తీసుకెళ్లే వెహికల్స్.. గాంధీ విగ్రహం, పురానాపూల్ మీదుగా బోయిగూడ కమాన్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్లాలి. దీంతో ఈ రెండు ప్రాంతాల నుంచి మంగళహాట్ వైపు వెళ్లే సాధారణ వాహనాలను.. తక్కర్వాడి టీ జంక్షన్ నుంచి ఘోడే-కే-ఖబర్ వైపు మళ్లిస్తారు. వీటితో పాటు ఈ ఏరియాలోని మరి కొన్ని ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఇక వినాయక విగ్రహాలను తీసుకువెళ్లేందుకు వచ్చే లారీలు, డీసీఎంలను.. జుమ్మేరత్ బజార్ గ్రౌండ్లో పార్క్ చేయాలి. ఇవి రాత్రి 10 గంటల తర్వాతే విగ్రహాలను తీసుకెళ్లడానికి అనుమతి ఉందని అధికారులు తెలిపారు. ఒకవేళ భారీ వర్షాలు కురిస్తే.. ఈ వాహనాలను 100 ఫీట్ రోడ్, పురానాపూల్ వద్ద పార్క్ చేసుకోవచ్చని వెల్లడించారు.

# ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం..

తెలంగాణ: రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మళ్ళీ తెరపైకి వచ్చింది. బీఆర్ఎస్ నుండి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చర్యలు చేపట్టారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అయితే తాను పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎంను కలిశానని కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చర్యలు చేపట్టారు. ఈ మేరకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహా ఐదుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు అందాయి.

బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ఎమ్మెల్యేలు, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ పిటిషన్లపై జూలై 31న తుది తీర్పు వెలువరించింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసింది. విచారణకు ప్రభుత్వంలో ఉన్నవారు ఎవరూ ఆటంకాలు కలిగించరాదని, సాకులు చెప్పి విచారణను వాయిదా వేస్తే అది రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని కోర్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్యేలందరూ ఏదో ఒక రోజు అనర్హత విచారణను ఎదుర్కోవాల్సిందేనని వ్యాఖ్యానించింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వివరణ ఇవ్వాలని కోరుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై స్పందించిన కృష్ణమోహన్ రెడ్డి.. తనకు నోటీసులు అందిన విషయాన్ని ధృవీకరించారు. అయితే, తాను పార్టీ మారలేదని, కాంగ్రెస్‌లోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని, తాను ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని తెలిపారు. తన తరఫు న్యాయవాదుల ద్వారా త్వరలోనే నోటీసులకు సమాధానం ఇస్తానని చెప్పారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం





# వీఎఫ్ఎక్స్ ఏమీ లేదు..

మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న 'మెగా 157' చిత్రానికి 'మన శంకరవరప్రసాద్ గారు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. సంక్రాంతికి విడుదల కానున్న ఈ చిత్రానికి 'పండగకి వస్తున్నారు' అనే ట్యాగ్ లైన్ పెట్టారు. చిరు పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్‌లో ఆయన వింటేజ్ లుక్‌లో అదరగొట్టారు. వెంకటేష్ వాయిస్ ఓవర్ ఈ వీడియోకు మరింత ఆకర్షణ తెచ్చింది. ఈ సినిమాలో వెంకీమామ కూడా నటిస్తున్నారని అనిల్ రావిపూడి తెలిపారు.

మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మెగా 157' చిత్రానికి 'మన శంకరవరప్రసాద్ గారు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'పండగకి వస్తున్నారు' అనే ట్యాగ్ లైన్ కూడా పెట్టారు. చిరు బర్త్ సందర్భంగా టైటిల్ గ్లింప్స్ లాంచ్ చేశారు. ఇందులో చిరుకి వింటేజ్ లుక్‌లో స్వాగ్ తో చూపించారు. విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో వచ్చిన ఈ వీడియో నెట్టింట సందడి చేస్తోంది. ఇది శాంపిల్ మాత్రమే అని, సినిమాలో ఇంకా చాలా లుక్స్ ఉన్నాయని అనిల్ రావిపూడి తెలిపారు. ఈ సినిమాలో వెంకీమామ కూడా నటిస్తున్నారనే విషయాన్ని కన్ఫార్మ్ చేశారు.

'మన శంకరవరప్రసాద్ గారు' టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "మెగాస్టార్ చిరంజీవి బర్త్ డేకి మంచి గ్లిమ్స్ రిలీజ్ చేసి ఫ్యాన్స్ తో పాటుగా, తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనేది తెలియజేస్తూ చిన్న లుక్ వదులుదాం అనుకున్నాం. దీనికి రెస్పాన్స్ చాలా బాగుంది. చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగాను నేను. ఆయన సినిమాల్లో 'రౌడీ అల్లుడు', 'ఘరానా మొగుడు', 'గ్యాంగ్ లీడర్' నాకు బాగా నచ్చుతాయి. కంబ్యాక్ తర్వాత అలాంటి స్వాగ్ ని చూడాలనేది నా కోరిక. నాకు ఎప్పుడు అవకాశం వస్తుందా అని ఎదురుచూశాను. ఫైనల్ గా అవకాశం వచ్చింది. నేనేదో ట్రై చేశాను. మీ అందరికీ బాగా నచ్చిందని అనుకుంటున్నాను. ఒకటి మాత్రం చెప్పగలను.. చిరంజీవి గారిని మీరందరూ ఎలా చూడాలనుకుంటున్నారో అలా ఈ సినిమాలో సంక్రాంతికి రెండింతలు చూస్తారు. అదైతే నేను మీకు చెప్పగలను. పాటలు ఎంటర్టైన్మెంట్.. అన్నీ చాలా బాగా కుదిరాయి" అని అన్నారు.



# హిట్ కాంబినేషన్ మరోసారి?



పిల్లల నిర్లక్ష్యానికి గురవుతూ వృద్ధాప్యంలో ఎంతో మదన పడుతూ జీవిస్తున్న తల్లిదండ్రులు చాలా మందే. వీరి జీవితాల్ని తెరపై ఆవిష్కరిస్తూ ఇప్పటికే ఎన్నో చిత్రాలు వచ్చాయి. ఈ కథాంశంతోనే రూపొంది మంచి విజయాన్ని అందుకుంది మరాఠీ చిత్రం 'జునా ఫర్నీచర్'. ఇప్పుడీ చిత్రాన్ని హిందీలో రీమేక్ చేయడానికి సిద్ధమయ్యారు దర్శకుడు మహేశ్ మంజ్రేకర్. ఇందులో ప్రధాన పాత్రలో నటించడానికి బాలీవుడ్ నటుడు సంజయ్ దత్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. "వాస్తవ్', 'పితా', 'కురుక్షేత్ర' లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలు సంజయ్, మహేశ్ కలయికలో రూపొందినవే. ఇప్పుడీ హిట్ కాంబినేషన్ మరోసారి 'జునా ఫర్నీచర్' హిందీ రీమేక్‌తో అలరించడానికి సన్నద్ధమవుతోంది. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాల్ని త్వరలో వెల్లడించనున్నార"ని సంజయ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# సైన్యానికి రాజువై నడిపించు పవన్‌కు చిరు ఆశిస్సులు



నీకు తమ్ముడిగా పుట్టడం నా అదృష్టమంటూ చిరంజీవికి పవన్ విషెస్ చెప్పగా.. నీకు అన్నయ్యని అయినందుకు ఎంతో ఆనందంగా ఉందని చిరు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి నేడు 70వ పుట్టినరోజు చేసుకుంటు-న్నారు. ఈసందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో పవన్ ఆయనకు విషెస్ చెప్పారు. ఆ శుభాకాంక్షలకు చిరంజీవి స్పందిస్తూ ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ్ముడికి ప్రేమతో ఓ నోట్ విడుదల చేశారు. తమ్ముడు కల్యాణ్.. ప్రేమతో నీవు పంపిన పుట్టినరోజు శుభాకాంక్షలు అందాయి. అందులోని ప్రతి మాట.. ప్రతి అక్షరం నా హృదయాన్ని తాకింది. నన్ను చూసి నువ్వెంత (శూశ ఔశశా) గర్విస్తున్నావో.. నీ విజయాల్ని, నీ పోరాటాన్ని నేనూ అంతగా ఆస్వాదిస్తున్నాను. నీ కార్యదీక్ష, పట్టుదల చూసి ప్రతి క్షణం గర్వపడుతూనే ఉన్నా. నిన్ను నమ్మినవాళ్లకు ఏదో చేయాలన్న తపనే నీకు ఎప్పటికప్పుడు కొత్త శక్తిని ఇస్తుంది. ఈ రోజు నీ వెనక కోట్లాదిమంది జన సైనికులు ఉన్నారు. ఆ సైన్యాన్ని ఓ రాజువై నడిపించు. వాళ్ల ఆశలకు, కలలకు కొత్త శక్తినివ్వు. అభిమానుల ఆశీర్వాదం, ప్రేమ నీకు మెండుగా లభిస్తూనే ఉండాలి. ఓ అన్నయ్యగా నా ఆశీర్వచనాలు ఎప్పుడూ నీకు ఉంటాయి. నీ ప్రతి అడుగులోనూ విజయం నిన్ను వరించాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటు-న్నాను' అంటూ అరుదైన ఫొటోలను షేర్ చేశారు.



# డైరెక్టర్‌గా 'చిరుత' బ్యూటీ

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ డెబ్యూ మూవీలో ఆయన సరసన నటించి మెప్పించింది బీహార్ బ్యూటీ నేహా శర్మ . అందులో మిలియనీర్ కూతురిగా పొగరుబట్టిన యువతి ఆమె నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అంతేకాదు అందాల ప్రదర్శనతో అస్సలు కాంప్రమైజ్ కాకుండా రెచ్చిపోయింది. ఆమెను చూసి తెలుగులో టాప్ హీరోయిన్ అవుతుందని అందరూ అనుకోగా సీన్ రివర్స్ అయింది. ఫస్ట్ మూవీతోనే హిట్ కొట్టినా ఆమెకు పెద్దగా అవకాశాలు రాలేదు. వరుణ్ సందేశ్ సరసన 'కుర్రాడు' మూవీ చేసిన తర్వాత తెలుగులో ఛాన్సులు రాకపోవడంతో తన ఫోకస్ మొత్తం బాలీవుడ్ మీద పెట్టింది. పలు సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌ల్లోనూ నటించింది. స్క్రీన్ మీద ఛాన్సులు లేకపోయినా నేహాశర్మ సోషల్‌మీడియాలో మాత్రం యాక్టివ్ ఉంటుంది. హాట్ ఫోటో షూట్‌లతో నెటిజన్లకు వేడి పుట్టిస్తుంటుంది. అయితే నటిగా పెద్దగా మెప్పించలేకపోయిన నేహా శర్మ ఇప్పుడు కొత్త అవతారమెత్తడానికి సిద్ధమవుతోంది. బాలీవుడ్‌లో వినిపిస్తోన్న కథనం మేరకు ఈ అమ్మడు డైరెక్టర్‌గా మారబోతోందట. బాలీవుడ్ స్టార్ హీరో నిర్మాణంలో భాటీ బడ్జెట్‌తో తెరకెక్కబోయే పీరియాడిల్ క్రియేటర్ డ్రామాను నేహా శర్మ డైరెక్ట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. 1945 నాటి స్వాతంత్ర్య పోరాటం నేపథ్యంలో సాగ ఈ చిత్రంలో సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా తదితరులు కీలక పాత్రల్లో నటించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. ఈ చిత్రాన్ని థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసేలా మేకర్స్ ప్లాన చేస్తున్నారట. ఈ ప్రాజెక్టుకి సంబంధించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ వచ్చే అవకాశముంది. నటిగా పెద్దగా మెప్పించలేకపోయినా నేహా శర్మ దర్శకురాలిగా అయినా తన ప్రతిభ చాటుకుంటుందేమో చూడాలి.

సినిమాల్లో ఛాన్సులు లేకపోయినా నేహా శర్మ తన సిస్టర్‌తో కలిసి తరుచూ వైరల్ అవుతూనే ఉంటుంది. వీరిద్దరు కలిసి ముంబయి బాంద్రాలోని జిమ్‌కి వస్తుంటారు. టైట్ ఫిట్ దుస్తులో ఉండే వీళ్లని వీడియోలు, ఫోటోలు తీయడానికి యూట్యూబర్లు తెగ ఉత్సాహ పడుతుంటారు. వీళ్లు కూడా ఏమీ దాచుకోకుండా వాళ్లకి సహకరిస్తుంటారు. అంతేకాదు సోషల్‌మీడియాలో నేహా శర్మ పోస్ట్ చేసే ఫోటోలు సెగలు రేపుతుంటారు. ఆమె అందానికి నెటిజన్ల ఫిదా అయిపోతుంటారు. అంత అందమైన అమ్మాయి ఎందుకు టాప్ హీరోయిన్ కాలేకపోయిందని తెగ ఫీలైపోతుంటారు.

# బాలయ్య ఎనర్జీకి ఫిదా అవ్వాల్సిందే



నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.



# ఒక్కో అడుగూ వేసుకుంటూ

కొద్ది రోజుల్లో 'తేరే ఇష్క్ మే' చిత్రంతో ప్రేమికుడి కోసం పోరాటం చేసే ప్రియురాలిగా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది బాలీవుడ్ తార కృతి సనన్. ప్రస్తుతం ఇది ముగింపు దశలో ఉండగానే.. మరో ప్రాజెక్టు కోసం సిద్ధమవుతోందీ భామ. కొన్ని రోజులుగా 'కాక్‌టెయిల్ 2'లో షాహిద్ కపూర్, రష్మికతో కలిసి కృతి కనిపించనున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ విషయాన్ని ధృవీకరిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది కృతి. "ఒక్కొక్క అడుగు వేసుకుంటూ ఇక్కడికి చేరుకున్నాన"నే అర్థం వచ్చేలా ఓ వ్యాఖ్యను జోడించింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొంది మంచి హిట్‌ను అందుకున్న 'కాక్‌టెయిల్'కు సీక్వెల్ ఇది. హోమి అదజానియా దర్శకత్వం వహిస్తున్నారు.

# సరదాగా...

యువ దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు- రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పలేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్పు చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు- వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం. సమానత్వం అంశం ఎప్పుడు ప్రస్తావనకి వచ్చినా అవతలి వాళ్లవైపు వేళ్లు వెళుతుంటాయి. కానీ, ఈ సినిమా అందుకు భిన్నమైన విషయాల్నీ ప్రస్తావించింది. మనుషుల్లో మార్పుని, ఆ అవసరాన్ని సూచిస్తుంది. అయితే, చెబుతున్న కథ కొత్తదైనా... పాతదైనా తెరపై ఎంత ఆసక్తికరంగా సాగిందన్నదే కీలకం.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,